నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
సోమవారం | జనవరి 13, 2025 | www.navatelangana.com

టీఎన్జీఓ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మంచిర్యాల



జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ ఆధ్వర్యంలో కాలనీలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఆదివారం ముందస్తు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఒకటవ ఫేస్‌లో ఉండే మహిళలు చిన్నారులు ముగ్గుల పోటిల్లో ఆసక్తిగా పాల్గొన్నారు. నిర్వాహకుడు టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రానిస్తూ మహిళ సాధికారత దిశగా అడుగులు వేయాలన్నారు. పోటిల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గుండేటి యోగేశ్వర్ పొన్న మల్లయ్య, సీపతి బాపు, మోసిన్ అహ్మద్, సునీత, స్వప్న, సత్యవతి పాల్గొన్నారు.

జిల్లా వాసికి డాక్టరేట్

నవతెలంగాణ-మంచిర్యాల



జిల్లా కేంద్రానికి చెందిన గుల్బాం శ్రీధర్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. గత 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొన సాగుతూ ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలిపినందుకు గాను గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శనివారం చెన్నైలో జరిగిన డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో శ్రీధర్‌కు డాక్టరేట్ లభించింది. రామగుండం మైనారిటీ కళాశాలలో ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో డాక్టరేట్ అందుకున్నందుకు కళాశాల సిబ్బందితో పాటు కుటుంబ సభ్యులు శ్రీధర్‌ను అభినందించారు.

'సాగు' కే సాయం..!

- కొండలు, గుట్టలు, స్థిరాస్తి లేఅవుట్‌లకు కట్
- ఈ నెల 16 నుంచి యోగ్యతలేని భూములపై సర్వే
- 21 నుంచి గ్రామసభలు..ఇందులోనే నిర్ధారణ
- 26 నుంచి రైతుల ఖాతాల్లోకి భరోసా నిధులు

కొండలు, గుట్టలు, స్థిరాస్తి లేఅవుట్‌లు, సాగు యోగ్యతలేని భూములకు ఇక నుంచి సాయం తొలగిపోనుంది. వ్యవసాయ సాగు భూములకే పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు యోగ్యతలేని భూములపై సర్వే నిర్వహించనున్నారు. 21 నుంచి 24తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి ఇందులోనే వాటిని నిర్ధారించనున్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్వహించి యోగ్యతలేని భూముల వివరాలను తెలుసుకోనున్నారు. 26 నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరోపక్క ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉమ్మడి జిల్లాలో ఎన్ని ఎకరాలకు రైతుభరోసా తొలగిపోతుందోననే ఉత్కంఠ నెలకొంది. ఇన్నాండ్లు సాగుకు యోగ్యం లేని భూములకు సైతం పొందిన సాయం ఇక నుంచి దూరం కానుంది. ఫలితంగా ప్రభుత్వ సొమ్ము దుబారా కాకుండా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగించే రైతులకు పెట్టుబడి భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. గత ప్రభుత్వం రైతుబంధు పేరిట ఎకరానికి రూ.5వేల చొప్పున ఖరీఫ్, రబీ సీజన్లకు రెండు విడతల్లో రూ.10వేల సాయం అందించింది. వీటికి తోడు సాగుకు యోగ్యతలేని భూములకు సైతం పట్టాలు కలిగి ఉంటే ఈ సాయం వర్తింపజేసింది. దీంతో ప్రభుత్వ సొమ్ము చాలా వరకు దుబారా అవుతుందని ప్రజలు, రైతుల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుబంధు పథకంపై పున సమీక్షించింది. మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటుచేసి క్షేత్రస్థాయిలో రైతుల నుంచి అభిప్రాయాన్ని సేకరించింది. సాగుకు యోగ్యతలేని భూములకు ఈ సాయం ఇవ్వకూడదని ప్రజల నుంచి సైతం వినతులు వెల్లువెత్తాయి. తాజాగా ప్రభుత్వం రైతుబంధు పేరును రైతు భరోసాగా పేరు మార్చి సాయం అందించాలని నిర్ణయించింది. కేవలం సాగు భూములతో పాటు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు కలిగిన వారికి ఈ సాయం వర్తింపజేయాలని నిర్ణయానికి రావడంతో పాటు ఈ పథకానికి సంబంధించిన విధి విధానాలు ఖరారు చేసింది.

ఆ భూములకు తొలగింపు..!

రైతుభరోసా పథకానికి ఇన్నాండ్లు ఓ ప్రామాణికం అంటూ లేకుండా పోయింది. సాగుతో పాటు కొండలు, గుట్టలు, స్థిరాస్తి లేఅవుట్‌లు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్ భూములు కలిగి పట్టాలు ఉన్న ప్రతి భూమికి పెట్టుబడి సాయం జమ అయ్యేది. దీంతో ఉమ్మడి జిల్లాలో రూ.వందల కోట్ల ప్రజాధనం వృధా అయిందనే అభిప్రాయం సర్వత్రా వినిపించింది. తాజాగా ఇలాంటి భూములన్నింటికీ రైతుభరోసా సాయం నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 5.80లక్షల మంది రైతులకు రూ.16.50కోట్లు ప్రతి ఏటా పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందించింది. తాజా నిర్ణయంతో ఇందులో ఎందరు రైతులకు సంబంధించి భూములకు ఎంత మేర నిధులు కట్ అవుతాయోనని త్వరలోనే తేలిపోనుంది. ఈ పథకం వర్తింపు కోసం ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు సాగుకు యోగ్యతకాని భూములను గుర్తించి మరో నాలుగు రోజుల పాటు గ్రామసభలు నిర్వహించి వాటిని రైతులు, ప్రజల సమక్షంలో నిర్ధారించనున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఇచ్చే సాయాన్ని రూ.12వేలకు పెంచడంతో రూ.6వేల చొప్పున రెండు విడతల్లో అందించాలని భావిస్తోంది. అనంతరం గణతంత్ర్య దినోత్సం రోజున ఈ పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ముధోల్‌లో ఒకరి హత్య...!

- ఆస్తి తగాదలే కారణమంటున్న మృతుని భార్య
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ, ఏఎస్పీ



నవతెలంగాణ-ముధోల్

ముధోల్ మండల కేంద్రంలో ఆస్తి తగాదాలతో ఒకరు హత్యకు గురైన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ముధోల్ సీఐ మల్లేష్ వివరాల ప్రకారం... ముధోల్‌లోని కోలిగల్లీలో కుంటాల ఏఎస్సై రాందాస్, తన బావ సంవత్సరికం కార్యక్రమానికి శనివారం తన సొంత గ్రామమైన ముధోల్‌కు వచ్చారు. రాత్రి రాందాస్ మొదటి భార్య కుమారుడైన కరుణ్(32) రాందాస్ అల్లుడు అనిల్ (కానిస్టేబుల్) కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం అయిన తర్వాత కరుణ్, ఎఎస్ఐ రాందాస్, ఆయన అల్లుడు అనిల్ మధ్య గొడవ జరిగింది. శనివారం అర్ధరాత్రి జరిగిన గొడవలో కరుణ్ కింద పడిపోయాడు. అది గమనించిన కరుణ్ భార్య సుష్మా 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసింది. అప్పటికే వీరు కరుణ్ ఉరేసుకొని ఆత్మహత్యకు యత్నించాడని తెలిపారు. కానీ మృతుని భార్య మాత్రం తన భర్తను ఆస్తి తగాదల నేపథ్యంలో మామ, ఆయన అల్లుడు కొట్టి చంపేశారని ఆమె ఆరోపించింది. అనంతరం కరుణ్‌ను108లో వాహనంలో ముధోల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఉన్న వైద్యులు అప్పటికే కరుణ్ మృతి చెందడని చెప్పారు. అక్కడి నుంచి బైంసా ఏరియా ఆస్పత్రికి ప్రయివేటు వాహనంలో తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ సీఐ మల్లేష్, ఎస్ఐ సంజీవ్‌లు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. జిల్లా ఎస్పీ జానకీ షర్మిల, బైంసా, నిర్మల్ ఎఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనాలు సంఘటన స్థలాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని భార్య సుష్మా మాత్రం తన భర్తను మామా, అల్లుడు కలిసి హత్య చేశారని ఫిర్యాదు చేసిందన్నారు. దీంతో డాగ్ స్క్వాడ్, పింగర్ ప్రింట్ టీం వచ్చి నమూనాలు సేకరించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. గత కొన్ని రోజుల నుంచి కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని, అందులో భాగంగా హత్య చేశారన్న కుటుంబీకులు ఆరోపించడంతో హత్య కేసు నమోదు చేశామని సీఐ పేర్కొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి హల్చల్

నవతెలంగాణ-బోథ్

మతిస్థిమితం లేని వ్యక్తి వాటర్ ట్యాంక్ ఎక్కిన సంఘటన మండలంలోని రఘునాథ్‌పూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రఘునాథ్‌పూర్ గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని రాథోడ్ బలిరాం గ్రామంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి గంటసేపు హల్చల్ చేశాడు. గ్రామస్తులు ఎంత చెప్పిన కిందికి దిగాక పోవడంతో ఆందోళన చెందారు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్సై ప్రవీణ్ వచ్చి జోక్యం చేసుకుని ఆయనను సముజాయించి కిందికి దించారు. అనంతరం ఆయన ఇంటికి పంపించారు.

గంజాయి స్వాధీనం.. నలుగురి రిమాండ్



నవతెలంగాణ-తాండూర్

తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెచిని గ్రామానికి చెందిన వ్యక్తులు కాగజ్‌గర్ ఈస్గావ్‌లో గంజాయి కొని, రెచిని గ్రామమంలో పంపకాలు చేస్తున్న సమయంలో పట్టుకున్నట్టు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడి చేయగా నిందితుల వద్ద ఒకకిలో 150 గ్రాములు గంజాయి లభించినట్లు వివరించారు. పట్టుకున్న వారిలో రేచిని గ్రామానికి చెందిన రమణ, రాకేష్, నాగార్జున, శ్రీనివాస్ ఉన్నారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తాం



నవతెలంగాణ-నస్పూర్

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులుగం దామోధర్‌రెడ్డి తెలపారు. సీసీసీలోని ఎంఎం గార్డెన్‌లో ఆదివారం పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు కొట్టె శంకర్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి, మాజీ ఎంఎల్సీ మోహన్ రెడ్డి మాట్లాడుతతూ ఉద్యోగుల సమస్యలపై ఎప్పకటిప్పుడు ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందకు కృషి చేస్తున్నామన్నారు. కేజీబీబీల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల పట్ల ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. త్వరలో జరుగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంఘం బలపరిచిన అభ్యర్థులు వంగ మహేందర్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డిలను మొదటి ప్రాధ్యానత ఓటు వేసి గెలిపించాలన్నారు. అప్పుడే శాసన మండలిలో ఉపాధ్యాయుల గొంతు వినబడుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తనను ఉపాధ్యాయ ప్రతినిధిగా శాసన మండలికి పంపాలన్నారు. తాను గెలిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక.

పీఆర్‌టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బచ్చు మోహన్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా నిచ్చకోల మహేశ్వర్, రాష్ట్ర అసోసియేట్ సభ్యునిగా బిల్లా తిరుపతయ్య, మీడియా ఇన్‌చార్జిగా కే తిరుపతిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కొండు జనార్ధన్, అధ్యక్షులు కొట్టె శంకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు శాంకరీ, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బలగం ప్రఖ్యాతిని మరింత పెంచాలి

నవతెలంగాణ-తాండూర్



సామాజిక సేవా సమిష్టి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యా భారతి 'బలగం' ప్రఖ్యాతిని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని విద్యా భారతి పాఠశాల కరస్పాండెంట్ సురభి ఆగమరావు అన్నారు. రాచకొండ లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం బలగం క్రికెట్ లీగ్ క్రికెట్ పోటీల్లో భాగంగా ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యా భారతి విద్యాసంస్థల్లో చదివి ఉన్నత స్థానంలో స్థిరపడిన వారందరి సహకారంతో సామాజిక చైతన్యం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. తాండూర్‌లో విద్యా భారతి ప్రారంభం మెదలుకొని కార్మిక, కర్షక, వ్యవసాయదారుల పిల్లలకు విద్యను అందించడం గర్వంగ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్, అపూర్వ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల రాధా కిషన్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్, నిర్వాహకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

యువజన దినోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-హాజీపూర్

స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగ సందర్భంగా ముల్కల్ల గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. యువతను ప్రోత్సహించడానికి ముల్కల్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు నాయికిని సురేందర్ ఆధ్వర్యంలో యువకులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యకామనికి ముఖ్య అతిథులుగా హజీపూర్ తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎస్ఐ గోపతి సురేష్, పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ గెలుపొందిన క్రీడాకారులకు రన్నర్‌కు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

14న ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ రేస్

నవతెలంగాణ-హాజీపూర్

సంక్రాంతి పండుగ సందర్భంగా హాజీపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ రేస్ పోటీలు నిర్వించనున్నారు. 14న ఉదయం 9 గంటలకు గుడిపెట్ శివారులోని బుగ్గ గట్టు ఆంజనేయ స్వామి విగ్రహం ఎదురుగా జాతీయ రహదారిని ఆనుకొని వున్న గ్రౌండ్‌లో ఈ పోటీలు నిర్వహించనున్నారు. 10వ తరగతి లోపు విద్యార్థులకు 4 విభాగాల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రెస్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. మొదటి మహుమతి రూ.3 వేలు, రెండవ బహుమతి రూ.1500, పోటీల్లో పాల్గొన్న వారికి షీల్డ్స్ అందించబడుననని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వొడ్నాల సత్యనారాయణ 9908074636 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మాలలంతా ఐక్యంగా ఉండాలి

నవతెలంగాణ-జన్నారం

మాలలంతా ఐక్యంగా ఉండాలని మాల సంఘం మండల అధ్యక్షుడు దాముఖ కరుణాకర్, కార్యదర్శి శ్రావణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మాల మహానాడు సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేస్తే అందులో ఉన్న 59 కులాల ఐక్యత దెబ్బతింటుందన్నారు. ఐక్యంగా ఉన్న ఎస్సీలను వర్గీకరించవద్దని పేర్కొన్నారు. అనంతరం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కోశాధికారి కోడి ఇసాక్, ఉపాధ్యక్షులు బొట్ల సంజీవ్, కోల పద్మారావు, కండ్లే సతీష్, సురేందర్, యువజన నాయకులు మాల యూత్ అధ్యక్షులు అంబటి శరత్, ఉపాధ్యక్షుడు నెమళికొండ అజయ్, రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి నవీన్, సుధాకర్, కార్యదర్శి హరీష్, ప్రభాకర్, రాజు, రాము, అజయ్ పాల్గొన్నారు.



ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి



నవతెలంగాణ-మంచిర్యాల

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని, తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే నిరుద్యోగ యువతీ యువకులు, పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన కోసం కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బీఎస్ రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని ఓ ప్రయివేట్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిరుద్యోగలకు సంబంధించిన జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మానవ వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ, వాటిని వినియోగించ డంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసినప్పుడే సంపూర్ణ అభివృద్ధి అవుతుందన్నారు. మెదక్, కరీంనగర్, నిజమాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజ కవర్గంలోని యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకెట్ కర్రే లచ్చన్న, కె జయరావు, దొమ్మటి అర్జున్ పలువురు పాల్గొన్నారు.

కొత్తూరుపల్లిలో మహిళ దారుణ హత్య

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని కొత్తూరుపల్లి గ్రామంలో ఆదివారం మహిళ హత్యకు గురైన సంఘటన సంచలనం రేపింది. సొంత అక్క కొడుకే చిన్నమ్మను హత్య చేసిన సంఘటన ఆ గ్రామంలో కలకలం సృష్టించింది. స్థానికులు, లక్షెట్టిపేట సీఐ నరేందర్, జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరుపల్లే గ్రామానికి చెందిన మడావి కౌసల్య(50) తన భర్త గౌరయ్యతో విడాకులు తీసుకుని స్థానికంగా ఉంటున్న తన అక్క జంగుబాయితో నివాసం ఉంటోంది. జంగుబాయికి కృష్ణ, మోహన్‌రావులు అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిలో మోహన్‌ను కౌసల్య దత్తత తీసుకుంది. కృష్ణ మానసిక స్థితి భాగలేక ఇంటివద్దనే ఉంటున్న ఆయనను కౌసల్య మందలించడంతో కక్ష పెంచుకున్న కృష్ణ ఆదివారం తెల్లవారు జామున పొలంలో నీళ్లు పెట్టేందుకు వెళ్లిన కౌసల్యను గొడ్డలితో మెడపై నరకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కౌసల్య కుమారుడు మోహన్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

పల్లెకు పోదాం.. పండగ చేద్దాం..!

- సంక్రాంతికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు
- ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్న బస్టాండ్

సంక్రాంతి పండగ సమీపించగానే పల్లెలో సందడి మొదలవుతుంది. పట్టణాలు, సుదూర ప్రాంతాల్లో ఉండే వారు కచ్చితంగా ఈ పండక్కి ఇంటికి వెళ్లేందుకు ఉత్సాహం చూపిస్తుంటారు. సొంతూళ్లో కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి పండగ చేసుకోవాలని భావిస్తుంటారు. నెల, పదిహేను రోజుల ముందుగానే రైలు..బస్సులు, ఇతర ప్రయివేటు వాహనాల్లో సీట్లు బుకింగ్ చేసుకుంటుంటారు. మరోపక్క ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చేందుకు ఆర్టీసీ సంస్థ సైతం సిద్ధమైంది. వివిధ ప్రాంతాల్లో ఉన్న జిల్లావాసులను ఇక్కడకు తీసుకొచ్చేందుకు..ఇక్కడ ఉండే ఇతర ప్రాంతాల వారిని అక్కడకు తీసుకెళ్లేందుకు బస్సులను నడిపిస్తోంది. ఈ పండగకు ప్రత్యేక బస్సులు నడిపిస్తూ ప్రయాణికుల ఇబ్బందులను దూరం చేస్తోంది.







నవలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు వేళ్లే వారితో పాటు హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్‌కు వచ్చే వారి కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ప్రయాణికుల సౌకర్యార్థం ట్రాఫిక్ ఎక్కువగా ఉండే రూట్లలో బస్సులను నడిపేలా ప్రణాళికలు చేసింది. సూపర్ లగ్జరీలతో పాటు డీలక్స్ బస్సులను ప్రజల కోసం ప్రత్యేకంగా నడుపుతోంది. రాష్ట్ర రాజధాని నుంచి జిల్లావాసులను రప్పించేందుకు ఇది వరకే ఉన్న బస్సులతో పాటు మరో 15 బస్సులు ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేశారు. జేబీఎస్, ఎంజీబీఎస్ నుంచి ఈ సౌకర్యం కల్పించారు. అదే విధంగా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు వేళ్లే వారితో ప్రయాణ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. రద్దీ కారణంగా ఆయా రూట్లలో ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగకుండా డ్రైవర్లు, కండక్టర్లకు ఆర్టీసీ తరపున భోజన వసతి కూడా కల్పించారు. కాగా పండుగ నేపథ్యంలో ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణమంతా కిక్కిరిపోతోంది. బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూడగా బస్సు రాగానే ఉరుకులు పరుగులతో బస్సులో ఎక్కుతున్నారు. దీంతో బస్టాండ్‌లో పండుగ వాతావరణం తలపించింది.

ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం ఏర్పాటు

-కల్పన, ఆర్టీసీ డీఎం, ఆదిలాబాద్



సంక్రాంతి పండుగకు హైదరాబాద్ నుంచి ఎక్కువ మంది ఇక్కడకు వస్తుంటారు. వారి సౌకర్యం కోసం 15 స్పెషల్ బస్సులను నడిపిస్తున్నాం. రద్దీ నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా డ్రైవర్లు, కండక్టర్లకు ఆర్టీసీ తరపున ఎండీ ఆదేశాల మేరకు భోజన వసతి కూడా కల్పిస్తున్నాం. సురక్షిత ప్రయాణం కోసం ప్రజలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలి. అదే విధంగా ముందస్తుగా రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని, దీనిని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-ఇచ్చోడ

మండల కేంద్రంలో ఉన్నటువంటి ఫస్ట్ స్టెప్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి అంటే ఏంటో విద్యార్థులకు తెలియజేసే విధంగా హరికథలు, గంగిరెద్దుల విన్యాసం, గాలిపటాలు ఇలా పలు రకాల సెట్స్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్‌మెంట్ సభ్యులు అనురాజ్‌రెడ్డి, కపిల్‌రెడ్డి మాట్లాడుతూ మన సాంస్కృతి సాంప్రదాయాలతో సంక్రాంతి పండుగను స్కూల్లో నిర్వహించడం వల్ల విద్యార్థి దశ నుంచి పండుగ ప్రత్యేకతలు తెలియజేయడమే ముఖ్య ఉద్యేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిల్కిస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నవోదయ మాక్ టెస్ట్ పరీక్షకు స్పందన

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలోని సేవాదాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం నిర్వహించిన నవోదయ మాక్ టెస్ట్ పరీక్షకు భారీ స్పందన లభించింది. ఆదివారం నిర్వహించిన పరీక్షకు ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న నవోదయ పరీక్ష రాస్తున్న 50 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్టు పాఠశాలను కరస్పాండెంట్ జాదవ్ ఉమాజీ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు పోషకులు ధన్యవాదాలు తెలిపారు. ఏజెన్సీ గ్రామాల్లో నివసిస్తున్న నిరుపేద విద్యార్థులకు పోటీ పరీక్షకు సన్నద్ధం చేసేందుకు ఈ పరీక్ష నిర్వహించినట్టు తెలిపారు. విద్యార్థులు నవోదయ వార్షిక పరీక్షలో సీటు సాధించాలని ఆకాంక్షించారు.



కూరగాయల సాగు.. బహు బాగు..!

- పెట్టుబడి భారంగా పత్తి, సోయ
- కూరగాయాలసాగుపై రైతుల ఆసక్తి
- ఐదు ఎకరాల్లో రూ.ఏడు లక్షల పంట

ఆరుగాలం కష్టించి పండించిన పత్తి, సోయా తదితర పంటలకు మార్కెట్‌లో గిట్టు బాటు ధర లేక రైతన్న అప్పుల బారిన పడుతున్న రోజులివి. తెల్ల బంగారంగా పిలువబడే పత్తి, ఆదిలాబాద్ రైతులు ప్రతి ఏటా అతివృష్టి, అనావృష్టి వల్ల పెట్టిన పెట్టుబడి రాక ప్రతి యేటా నష్టాల బాట పడుతున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా కూరగాయలపై దృష్టి సారిస్తున్నారు. దీంతో లాభాల బాట పడుతున్నామని ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు.

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



కూరగాయల సాగు.. కొంత మేలు..

మండలంలో 2024-25 ఖరీఫ్ సీజన్‌లో 25,786 ఎకరాల్లో పత్తి పంట, సాయా-3,609, కందులు-2,792, మొక్క జొన్న-2,963, జొన్న- 225, వరి-96, మినుములు-115, పెసర్లు-99, టమాట-49, వంకాయ-80, కాలిఫ్లవర్-04, ఇతర కూరగాయలు-15 ఎకరాల్లో సాగుచేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల తెలుపుతున్నాయి. అయితే పత్తి, సాయా తదితర పంటలకు అతివృష్టి వల్ల దిగుబడి రాకా ఉన్న పంటకు గిట్టుబాటు ధర లేక పోవడంతో రైతన్న అప్పుల్లో కురుకు పోయాడు. నీళ్ల వసతి ఉన్న రైతన్న ప్రస్తుతం టమాట, వంకాయ, బెండ, కాకర, కాలిఫ్లవర్, బీర కాయ, మిరప తదితర కూరగాయల ను సాగుచేస్తున్నారు. మండలంలోని ధనోరా(బి), ఈశ్వర్‌నగర్, శంకర్‌గూడ, ఏమాయికుంట, మెండపల్లి, గుడిహత్నూర్ మండలం లోని మన్నూర్, గురుజా, కొల్హారి, తోషం, టాకీగూడ తదితర గ్రామాల్లో రైతులు అధికంగా కూరగాయలను పండిస్తున్నారు.



టమాటాకు కలిసి వచ్చిన కాలం...

ఈ ఏడు టమాటకు జూలై నుంచి డిసెంబర్ నెల వరకు క్యారట్ ధర రూ.500 నుంచి 700 వరకు పలికింది. అది లాభసాటిగా మారిందని రైతులు పేర్కొంటున్నారు. అప్పట్లో ధర ఉన్న టమాట కు వైరస్ తెగుళ్ల సోకడంతో దిగుబడి రాక నష్ట పోయామని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం క్యారట్(30) కిలో టమాట రూ.3వందలకు పడిపోయింది. ఈ ధర గిట్టుబాటు కావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఖరీఫ్‌లో డిసెంబర్ నెల వరకు అన్ని రకాల కూరగాయల కు మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో లాభాల బాట పడ్డామని, రైతన్న సంతోషం వ్యక్తం చేశారు.ప్రస్తుతం పడిపోయిన ధరలు..

డిసెంబర్ నెల రాగానే ప్రతి యేటా టమాటతో పాటు వివిధ రకాల కూరగాయల ధరలు పడి పోతుంటాయి. అయిన పత్తి, సాయా కంటే కొంత మెలేనని రైతుల పేర్కొంటున్నారు. ఈ కూరగాయల సాగుపై ఉద్యానవన శాఖ ద్వారా వివిధ కూరగాయల విత్తనాలను రాయితీపై అందిస్తే మరింత లాభాల బాటన పడే అవకాశం ఉందని ఆయా గ్రామాల రైతులు అంటున్నారు.

పడిపోయిన టమాట ధర..



ఖరీఫ్‌లో టమాటాకు డిమాండ్ ఉండటంతో ఒక ఎకరంలో టమాట సాగు చేశాను. రూ.600 క్యారట్ ఉండగా, ప్రస్తుతం రూ.3వందలకు పడిపోయింది. నారు దుక్కి ఎరువులు తదితర ఖర్చులు రూ.లక్ష వరకు అయిందన్నారు. ఖరీఫ్‌లో లాభపడ్డ రైతుకు రబీలో ధరలు పడి పోవడంతో ఆందోళన చెందుతున్నాడు.

ధరమ్‌సింగ్, రైతు, ఈశ్వర్ నగర్.

ఖరీఫ్‌లో లాభ పడ్డాను



పత్తి, సోయా పంటలు సాగు చేయడంతో పెట్టుబడి రాక అప్పులు పెరిగాయి. గత రెండు సంవత్సరాలుగా వివిధ రకాల కూరగాయలు సాగు చేశాను. వంకాయ, చిక్కుడు కాయ పంటకు మార్కెట్‌లో మంచి ధర పలుకడంతో ఐదు ఎకరాల్లో రూ.7 లక్షల పంట తీశాను. అది నాకు లాభ సాటిగా మారింది. ప్రభుత్వం ఉద్యాన వన శాఖ ద్వారా కూరగాయల విత్తనాలను రాయితీపై అందించాలని కోరారు.

జాదవ్ వీరేందర్, రైతు, శంకర్ గూడ

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



నవతెలంగాణ-సిరికొండ

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం ఆ పార్టీ నాయకులు ప్రారంభించారు. ముందుగా వివేకానందుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. యువత వివేకానందుడు చూపిన బాటలో నడుచుకోవాలని సూచించారు. క్రికెట్ పోటీలను స్నేహపూర్వకంగా ఎటువంటి గొడవలకు తావు లేకుండా చూసుకోవాలని అన్నారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో మండలంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, యువత పాల్గొనాలని వారు కోరారు. మొదటి బహుమతిగా రూ.20వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10వేలు, తృతీయ బహుమతిగా రూ.5వేలు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మేనేజ్‌మెంట్ సభ్యులు తోకల చందు, ప్రకాష్, గొర్ల రాజు, గుగ్గిళ్ల స్వామి, నితీష్, గణేష్, రాజు, సచిన్ పాల్గొన్నారు.

ఆదివాసులకు పుష్యమాసం ఎంతో పవిత్రం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఆదిలాబాద్ జిల్లా వినగానే అది ఆదివాసుల జిల్లా, అడవుల జిల్లాగా పేరు వినని వారుండరు. పోడు వ్యవసాయం చేసుకుంటూ కొండకోనల్లో నివసించే ఆదివాసులు ఎంతటి కష్టమైన వారి ఆచార సాంప్రదాయ, సంస్కృతికి పెద్ద పీట వేస్తారు. ప్రతి యేటా పుష్య మాసం రాగానే నియమ నిష్ఠలతో అడవుల్లో వెలసిన తమ ఇష్ట దేవతలకు సాంప్రదాయ బద్ధంగా పూజలు చేస్తారు. ఈ మాసంలో ఎంతటి చలి ఉన్న దానికి లెక్క చేయక కాళ్లకు ఎలాంటి పాద రక్షకాలు ధరించకుండా మైళ్ల దూరంలో కాలినడకన వెళ్తుంటారు. ఆదివారం గుడిహత్నూర్ మండలంలోని మాన్కాపూర్‌కు చెందిన ఆదివాసులు ఇంద్రవెల్లి మండలంలోని దోడంద గ్రామ శివారులో కొలువైన తమ ఇష్ట దేవత పూజలకై తరలివెళ్లారు. ఈ పుష్యమాసం తమకు ఎంతో ఇష్టమైందని పేర్కొన్నారు.

ఖాందేవుని జాతర ప్రారంభం

- రేపు నువ్వుల నూనె తాగనున్న తొడసం వంశ ఆడపడుచు



నవతెలంగాణ-నార్నూర్

ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలకు వారి ఆచార వ్యవహారాలు ఆధునిక యుగంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. దీనిలో భాగంగా మండలంలోని ఖాందేవుని జాతరకు ప్రత్యేకం ఉంది. నేటితో మహాపూజతో జాతర ప్రారంభం కానుంది. పదిరోజులుగా రోజులుగా పాటు కొన్నసాగే జాతరకు మహాపూజకు తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి ఆదివాసీ తొడసం వంశస్థులు మొక్కులు చెల్లిస్తారు. జాతర మహాపూజకు తోడసం వంశస్థులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయం చరిత్ర 102 ఏండ్లు కింద నార్నూర్ గ్రామం మండల కేంద్రంగా మారినప్పుడు ఈ ప్రాంతం దట్టమైన అడవుల్లో గుట్టలు కొండలు భయంకరమైన మృగాలతో ఉండేది. ఈ గ్రామానికి చెందిన తోడసం ఖమ్ము పటేల్ నిద్రలో ఖాందేవుడూ వచ్చి గ్రామం శాంతియుతంగా ఉండాలంటే తనను ఆరాధ్య దైవంగా స్వీకరించమని చెప్పాడు. మరుసటి రోజు ఖమ్ము పటేల్ తెల్లవారు జామున లేచి నలుగురు గ్రామపెద్దలను తీసుకొని వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళగా కలలో చెప్పిన స్థలంలో ఖాందేవుడు ఓ స్తంభంలా వెలిసి కనిపించాడని తొడసం వంశస్థులు చెబుతున్నారు. అయితే ఆరోజు పుష్య పౌర్ణమి కావడంతో అప్పటి నుంచి ప్రతి పౌర్ణమికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తొడసం వంశస్థులు తమ మొక్కులు తీర్చుకుంటారు.

తొడసం వంశస్థుల విజయంగా ఏనుగు విగ్రహం

ధృవ రాజులు వారి పాలనలో ఏనుగులను వారి యుద్ధం సమయంలో ఉపయోగించేవారు. రాజ్యంలో ఏనుగులు రైతుల పంటలను ధ్వంసం చేయడంతో పాటు ప్రజలను ఇబ్బందులకు గురి చేయడంతో వాటిని పట్టుకోవడానికి బహుమతి ప్రకటన చేశారు. తొడసం వంశస్థులు ప్రస్తుతం గాదిగూడ మండలంలోని రోమన్ కాసా గ్రామం వద్ద ఏనుగులు నిద్రపోతున్న సమయంలో పట్టుకొని ఖందేవ్ పుణ్యక్షేత్రం సమీపంలో చింత చెట్టు వద్ద కట్టేశారు. దీంతో ఆత్రం వంశానికి చెందిన రాజు సవ్వా చాలిస్ రాజ్యాన్ని తొడసం వంశానికి అప్పగించాడు. అప్పటి నుంచి ఏనుగును తొడసం వంశానికి విజయంగా భావిస్తూ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

రేపు మిని దర్బార్...

తోడసం వంశస్థులు మహాపూజ, సాంప్రదాయ మొక్కులు చెల్లించిన అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన తొడసం వంశస్థులు ఒక దగ్గరకు చేరుకొని, ఈనెల 14న సాంప్రదాయ భేటీ నిర్వహిస్తారు. సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు ఆలయాల అభివృద్ధి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారు. అనంతరం ఆలయ ఆవరణలో మినీ దర్బార్ నిర్వహించి, సమస్యలను వివరిస్తారు. నిర్వహించే దర్బార్ కార్యక్రమానికి స్థానిక ఎంపీ ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు హాజరవుతారు.

అన్ని ఏర్పాటు పూర్తి



ఖాందేవుని పూజలకు జాతర ఏర్పాటుకు అన్ని సౌకర్యాలు పూర్తి చేశాం. మహాపూజ కోసం వచ్చే తొడసం వంశస్థులకు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

ఆలయ కమిటీ చైర్మెన్ తొడసం నాగోరావ్

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రానికి చెందిన గాజుల నరేందర్ తండ్రి గాజుల భూమన్న ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ ఆదివారం నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గాజుల భూమన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు గణేష్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, జిల్లా నాయకులు వెంకటేష్, గణేష్, రాజేశ్వర్, అశోక్, సంతోష్, నరేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటిస్తు ఆటోలు నడపాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రోడ్డుపై ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటిస్తు ఆటోలను నడపాలని పట్టణ ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం కలెక్టర్‌చౌక్‌లోని ఆటో అడ్డ వద్ద డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. చట్టాలు, ట్రాఫిక్ రూల్స్ గురించి తెలియజేసి నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తమ ప్యాసింజర్ల కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదన్నారు. ఒకే సారి రోడ్డుపై బ్రేకులు వేయడంతో వెనకనుంచి వాహనాలు ప్రమాదానికి కారణం అవుతున్నాయన్నారు. రోడ్డు భద్రతతో పాటు ట్రాఫిక్ నియమాల గురించి తెలుసుకోవాలన్నారు. అదే విధంగా లైసెన్స్ లేని వారికి రవాణ శాఖ అధికారులతో మాట్లాడి ఇప్పించేలా తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్డుపైకి వచ్చే సమయంలో సరైన ధృవీకరణపత్రాలతో పాటు ఇన్సురెన్స్‌ను తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఉత్తం, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఆదివాసీ ఉద్యోగుల అడాక్ కమిటీ ఎన్నికను ఆదివారం నిర్మల్ పట్టణంలోని టీఎన్జీఓ భవనంలో నిర్వహించారు. ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా భీమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా సతీష్, ఉపాధ్యక్షుడిగా శివశంకర్, కార్యదర్శులుగా బాపయ్య, రవి కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు సంఘ భవన నిర్మాణానికి, ఉద్యోగుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుదాం



నవతెలంగాణ-ఉట్నూర్

రక్తహీనతతో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికీ రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలను కాపాడిన వాళ్లమవుతామని, రక్తదానం అన్ని దానాల కంటే గొప్ప దానమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం ఉట్నూర్ మండలంలోని సరస్వతి శిశు మందిరం ఆవరణలో హెడ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యఅథితిగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమాజ హితం కోసం హెడ్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నిరుపేద విద్యార్థులకు, రైతులకు, ప్రజలకు ఎల్లవేళలా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. నిస్వార్థంతో చేస్తున్న ఈ సేవలను ప్రజలేప్పుడు మర్చిపోరని అన్నారు. గ్రామీణ స్థాయిలలో హెడ్ సొసైటీ సంస్థ సేవలను విస్తరింపజేయాలని సూచించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన యువకులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెడ్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జాదవ్ శ్రీకాంత్, జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బానోత్ జైవంతరావ్, ఆదిలాబాద్ జిల్లా ఆర్టీఎ మెంబర్ దూట రాజేశ్వర్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు అబ్దుల్ ఖయ్యుం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇక్బాల్, మాజీ సర్పంచ్లు మర్సుకొల తిరుపతి, భీమన్న, కాంగ్రెస్ నాయకులు దాసండ్ల ప్రభాకర్, హెడ్ సంస్థ అధ్యక్షుడు జాదవ్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాథోడ్ శ్రీకాంత్, డైరెక్టర్ శ్రీనాథ్, సెక్రటరీ జయలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఉట్నూర్



మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించి, ప్రియాంక గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో అలుముకున్న చీకట్లను ప్రాలదోలడానికి, దేశ ప్రజలపై జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించే గొంతుకగా ప్రియాంక గాంధీ నిలుస్తున్నారని పేర్కొన్నారు. మరో ఇందిరా గాంధీలా తనదైన ముద్ర వేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నూతన మండలాధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-నేరడిగొండ

బీజేపీ మండలాధ్యక్షునిగా మరోసారి ఎన్నికైన సాబ్లే సంతోష్ సింగ్‌ను ఆదివారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి భీంరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భీంరావ్, శేఖర్, సందీప్, శ్యాంసుందర్, చందర్, గణేష్ పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ నిర్మల్‌టౌన్

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానవక్త ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి సభ్యులు డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమాన తలను తొలగించి, వత్తులలో ఏకతాభావాన్ని పెంపొందించుటకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంక్రాంతి పండగను సామాజిక సమరసతా దివస్"గా నిర్వహించుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సజన్ సామ్రాట్, జిల్లా సంఘచాలక్ విజయ్ కుమార్, నగర సంఘచాలక్ డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి, స్వయం సేవకులు పాల్గొన్నారు.

కౌటాల జీపీని విడగొట్టద్దని హై కోర్టు స్టే

నవతెలంగాణ-కౌటాల



కౌటాల గ్రామపంచాయతీని విడగొట్టద్దని సదాశివ్‌పేట్, శివలింగాపూర్, నదిమాబాద్ గ్రామస్తులు ఇటీవల తహసీల్దార్, కలెక్టర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం హైకోర్టులో శివలింగాపూర్ సదాశివపేటకు చెందిన సకినాల సురేష్, నేరెళ్ల నాందేవ్, సకినాల రమేష్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను స్వీకరించిన తెలంగాణ హైకోర్టు కౌటాల గ్రామపంచాయతీని విడగొట్టద్దని స్టే ఆర్డర్ ఇచ్చింది. దీనిపై సదాశివపేట శివలింగాపూర్ నదిమాబాద్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా గ్రామపంచాయతీని విడగొట్టే ప్రయత్నాలు చేయవద్దని తెలిపారు. స్టే ఆర్డర్‌ను అధికారులకు గ్రామస్తులకు అందించారు.

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోనప్ప

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని అగరగూడ గ్రామానికి చెందిన నాయకుడు ఆలం సకారం కోడలు అనూష పెద్దకర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొని కుటుంబాన్ని పరామర్శించారు. అంతకు ముందు మండలంలోని ఎల్లూరు గ్రామంలో పర్యటించి కోయచిచ్చాల గ్రామంలో ఏర్పాటు చేస్తున్న పోచమ్మ దేవాలయానికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాజిత్, మాజీ సర్పంచ్ పాలే సుధాకర్, నాయకులు రాజేశ్వర్, వెంకన్న పాల్గొన్నారు.

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-కెరమెరి

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ పెందోర్ మోతిరాం, మాజీ వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం, మాజీ జడ్పీటీసీ ద్రుర్పతబాయి అన్నారు. ఆదివారం మండలంలోని చిన్న సాకడ(శ్యాంరావు గూడ)లో స్వర్గీయ శ్రీ పెందోర్ జంగు పటేల్ స్మారక కబడ్డీ 25వ క్రీడోత్సవాలను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో గ్రామాల మధ్య సంబంధాలు ఏర్పడతాయన్నారు. గ్రామీణ ప్రాంతల్లోని యువతలో దాగి ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికితేసేందుకు క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. దీంతో క్రీడాకారుల మధ్య స్నేహభావంతో పాటు పోటీతత్త్వం పెరుగుతుందన్నారు. క్రీడలతో శరీరక ధృఢత్వంతో పాటు మానసికోల్లాసం ఏర్పడుతుందన్నారు. అంతకు ముందు పెందోర్ జంగు పటేల్ విగ్రహానికి సాంప్రదాయ పూజలు నిర్వహించి పూలమాలలు వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ, మాజీ డైరెక్టర్ పెందోర్ ఆనందరావు, మాజీ సర్పంచ్లు పెందోర్ జలపతిరావు, సుమిత్రబాయి, జగన్నాథ్, గ్రామ పటేల్ దంటీరావు, మాలీ సంఘం నాయకులు సెండే నారాయణ, ఆదివాసీ నాయకులు రాంచందర్, భగవంతరావు, నిర్వాహకులు పెందోర్ మాణిక్ రావు, శంకర్, సోము, వినేష్ ఉన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన పోతేపల్లి గ్రామస్తులు



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన గిరిజన రైతులు సాగుచేస్తున్న వ్యవసాయ భూమిలో బోర్లు, విద్యుత్ సదుపాయం కల్పించేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆదివారం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ విఠల్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్య గురించి అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి, నాయకులు సముద్రాల రాజన్న, మాజీ సర్పంచ్ దాసరి చంద్రమౌళి, బొట్లకుంట రాములు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా నియకమ పత్రం అందజేత



నవతెలంగాణ-కెరమెరి

శనివారం జరిగిన బీజేపీ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం లో బీజేపీ పార్టీ ఎన్నికల పారశీలకులు అరుణ్ కుమార్ కెరమెరి మండల అధ్యక్షునిగా సెడ్మాకి తుకారం ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్త పల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని సె డ్మా కి తుకారం కు అందజేశారు.ఈ సందర్భంగా తుకారామ్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బిజెపి పార్టీ బలోపేతానికి శాయ శక్తుల కషి చేస్తానన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ మెజార్టీ స్థానలను కైవసం చేసుకునేందుకు పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు కోట్నాక విజయ్, కోవ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సెపక్ తక్రా క్రీడ మేనేజర్లుగా గోలేటి వాసులు

నవతెలంగాణ-రెబ్బెన




హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 10 నుంచి 14 వరకు జరిగే 34వ సీనియర్ జాతీయ స్థాయి సెపక్ తక్రా సీనియర్ పురుషుల మేనేజర్‌గా రిక్కల రామకృష్ణ రెడ్డి, మహిళల టీం మేనేజర్‌గా పర్లపల్లి శిరీష ఎంపికయ్యారని తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎంపిక అయినా ఆఫీసియల్‌ను ఉమ్మడి జిల్లా ఒలింపిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.నారాయణ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ కె.భాస్కర్, కె.మల్లేష్, తెలంగాణ రాష్ట్ర బాల్ బాడ్మింటన్ సంయుక్త కార్యదర్శి ఎస్.తిరుపతి, ఉమ్మడి ఆదిలాబాద్ సెపక్ తక్రా జిల్లా కార్యవర్గం సభ్యులు మహేందర్ రెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, యూ.శంకర్, ఎం.చందర్, రెడ్డి సతీష్, పి.సాంబయ్య, జి.మల్లేష్, ఎల్.హరిలాల్, జి.శ్రీధర్, జి.అనిల్ గౌడ్ అభినందనలు తెలిపారు.

నేటి యువతకు వివేకానందుడు ఆదర్శప్రాయుడు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేటి యువతకు వివేకానందుడు ఆదర్శప్రాయుడని వాసవి క్లబ్ సభ్యులు అభిప్రాయపడ్డాడు. జిల్లా కేంద్రంలోని వివేకానద చౌక్ వద్ద క్లబ్ ఆధ్వర్యంలో 50 మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చిత్రపటాన్ని ప్రపంచ చిత్రపటంలో ప్రత్యేక దేశంగా గుర్తింపు తేవడంలో వివేకానందుడు పాత్ర మరువలేనిదన్నారు. 1863 జనవరి 12న జన్మించిన వివేకానందుడు కేవలం 39 సంవత్సరాలు మాత్రమే జీవించిన తనంటే ఏమిటో ప్రపంచానికి చాటారు కొనియాడారు. అతి చిన్న వయసులో అనేక సమావేశాలలో పాల్గొని భారత దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లికార్జున్, వాసవి క్లబ్ అధ్యక్షులు పాత శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కృష్ణమూర్తి రావుల శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు గంధం శ్రీనివాస్, చిలువేరు వెంకన్న, సభ్యులు రావుల వినాయక్, ఎకరాల సుగుణాకర్, ఎకరాల శ్రీనివాస్, బీజేపీ నాయకుడు సతీష్ బాబు, రిటైర్డ్ ఎస్సై వెంకన్న, కోట వెంకన్న, సోము, మధుర, కిషన్ పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్ ఆవరణలో

స్వామి వివేకానంద జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని సేవలను కొనియాడారు. కార్యక్రమంలో శిశుమందిర్ ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వర్, అధ్యాపకురాలు తాళ్ళపల్లి జ్యోతి, పూర్వ విద్యార్థుల మహా సమ్మేళన కమిటీ అధ్యక్షులు గద్దెలపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఇరుకుల్ల శ్రీనాథ్, కోశాధికారి జంజిరాల సతీష్, మార జ్యోతి, కవిత, ప్రశాంత్, నాగుల శ్రీనివాస్, శ్రీరాం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన ఆదర్శ క్రీడ పాఠశాలలో

జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా గిరిజన క్రీడల అధికారిని రమాదేవి హాజరయ్యారు. కార్యక్రమంలో జీసీడీఓ శకుంతల, క్రీడా పాఠశాల హెచ్‌ఎం జంగు, కోచ్‌లు అరవింద్, రాకేష్, ఏఎన్ఎం కృష్ణవేణి, హ్యాండ్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో

బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ మోర్చ ప్రధాన కార్యదర్శి కొట్నాక్ విజయ్, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు అరిగెల మల్లికార్జున్, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు కోవా విజయ్, మండల అధ్యక్షులు నరేష్, మాణిక్ రావు, ఆడే సురేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జయరాజ్, మాజీ మండలాధ్యక్షుడు శంభు కార్యకర్తలు పాల్గొన్నారు

కాగజ్‌నగర్ : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం కాగజ్‌నగర్‌లో పలు సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో యువజన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఆదర్శనీయుడన్నారు. 39 ఏండ్ల వయస్సులోనే ఆయన మృతిచెందినా ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం స్వామి వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం, కోశాధికారి అరుణ్‌లోయ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో..

సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్‌లోని కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ మాట్లాడుతూ దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఏకసంతాగ్రాహి స్వామి వివేకానందుడని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కోటేశ్వర్‌రావు, నాగేశ్వర్‌రావు, నర్సింహులు, రమణయ్య, రాంబాబు పాల్గొన్నారు.





ఘనంగా జీజాబాయి జయంతి వేడుకలు





నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని కాపువాడలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ భవనంలో ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాజమాత జీజాబాయి 427వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం తాలూకా అధ్యక్షులు చొప్పిడి సత్యనారాయణ మాట్లాడుతూ హైందవ స్వరాజ్య నిర్మాత రాజమాత జీజాబాయి అని కొనియాడారు. ప్రతి మహిళ జిజాబాయిని ఆదర్శంగా తీసుకొని, తమ పిల్లలను దేశం, ధర్మం కోసం పాటుపడేలా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు గణపతి, రాజేశ్వర్, దామోదర్, రవీందర్, గిరిప్రసాద్, నానాజీ, రాందాసు, రమేష్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : జిల్లా కేంద్రంలోని చత్రపతి శివాజీ భవనంలో ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజమాత జీజాబాయి 427వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినంతరం మాట్లాడుతూ గొప్ప పోరాట యోధుడికి జన్మనిచ్చిన మహాతల్లి జిజాబాయి అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోటుపల్లి జైరాం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దానపెల్లి దాదారాం, జిల్లా కార్యదర్శిలు పాలే ఓమాజీ, బోర్కుట్ నానజీ, డివిజన్ గౌరవ అధ్యక్షుడు చౌదరి గోపాల్, అధ్యక్షుడు బోర్కుటే తిరుపతి, ఉపాధ్యక్షుడు బోటుపెల్లి అన్నారావ్, ప్రధాన కార్యదర్శి నాగపూరి మారుతి, ప్రచార కార్యదర్శి కురట్‌కార్ రమేష్, సహాయ కార్యదర్శి ప్రశాంత్, సలహాదారు కోలే శంకర్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు గేడేకార్ సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి దానపెల్లి శ్యామ్‌రావ్, ఆసిఫాబాద్ గ్రామ అధ్యక్షులు జబరి రాజు, కోలే బిజ్జు, సాంగ్డే కిషన్, జవాదే చిత్రు, కొఠారి కమలాకర్, నాయకులు లోఖండే దాదాజీ, ఆనంద్‌రావ్, కోలే బాలాజీ, మురళీ, కోలే బాలాజీ, మనోహర్, శ్రీహరి, మురళి పాల్గొన్నారు.

వాంకిడి : మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధవిహార్‌లో ఆదివారం జీజాబాయి 427వ జయంతి వేడుకలను బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు మహోల్కర్ అశోక్, మండల బీఎస్ఐ అధ్యక్షుడు జయరాం, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కోబ్రాగడే సునీల్, రాజేంద్రప్రసాద్, విలాస్, రోషన్, సందీప్, ప్రతాప్, కాంగ్రెస్ మండల నాయకులు దీపక్ ముండె పాల్గొన్నారు.

కౌటాల : మండల కేంద్రంలోని ఆరె సంఘం భవనంలో ఆదివారం చత్రపతి శివాజీ మహారాజ్ మాతృమూర్తి మాత జిజాబాయి 427వ జయంతితో పాటు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ చౌరస్తాలో రాజమాత జిజాబాయి 427వ జయంతి వేడుకలను ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు టోంబిరే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జిజాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆరెకుల సంఘ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు ప్రత్యేక అలంకరణ ప్రదర్శనతో ముగ్గులను వేశారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా స్థానిక మహిళలు హరిప్రియ, స్వప్న,జ్యోతి వ్యవహరించారు. పట్టణానికి చెందిన యోగితకు ప్రథమ బహుమతి, మీనాక్షికి ద్వితీయ, పద్మకు తృతీయ బహుమతి అందజేశారు. అదేవిధంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వాసవి క్లబ్ సభ్యులు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు ఎక్కిరాల శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు చిరస్మరణీయమని, క్లబ్ సేవలను మరింత విస్తరింపజేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ సభ్యులు గంధం శ్రీనివాస్, చిలువేరి వెంకన్న, గుండా ప్రమోద్, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాత శ్రీనివాస్, ముక్క కృష్ణమూర్తి, కాచం వినేశ్, రమేష్ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణవాసులు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎం) కాగజ్‌నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముంజం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించని కారణంగా పట్టణంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డుకిరువైపులా వాహనాలను పార్కింగ్ చేయడం కూడా ప్రమాదాలకు కారణమవుతోందని డీఎస్పీకి వివరించారు. రోజురోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని పలు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయికృష్ణ, సాయికుమార్, కార్తీక్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి కృషి

నవతెలంగాణ-చింతలమానేపల్లి

ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.అజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కాపు సంఘ భవన ఆవరణలో 2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, బీద, ప్రజల కోసం ఆర్ఎంపీలు నిరంతరం కృషి చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను దాడుల పేరిట ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఆర్ఎంపీలు లేకపోతే గ్రామీణ ప్రాంతాల్లో కనీసం వైద్యం అందే పరిస్థితి లేదన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఆర్ఎంపీ భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతకంటే ముందు ఆయా మండలాల అధ్యక్షులను చింతలమానేపల్లి అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్, ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మెహరాజ్ హుస్సేన్, వాంకిడి, పెంచికల్‌పేట్, బెజ్జూర్, చింతలమానేపల్లి మండలాల అధ్యక్షులు వినోద్, చారి, విశ్వాస్, చౌదరి హరి, నాయకులు బొజ్జ హరికృష్ణ, దుర్గం శంకర్, జూనియర్ శేఖర్, చౌదరి చందు, లక్ష్మణ్ గౌడ్, దిలీప్, సత్పుతే తిరుపతి, సదాశివ్ పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడు సతీమణికి నివాళి

తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి. వెంకన్న సతీమణి పగిడిపల్లి లక్ష్మీనరసమ్మ అకాల మృతి చెందడంతో సంఘం తరపున నివాళి అర్పించి, మౌనం పాటించారు.

ప్రజలకు చేరువయ్యేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్‌లు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రజలకు మరింత చేరువయ్యేందుకే పోలీసు శాఖ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు చేపడుతోందని కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజన్ అన్నారు. ఆదివారం ఉదయం పట్టణంలోని బాలాజీనగర్, గాంధీనగర్ కాలనీలలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురి ఇండ్లను తనిఖీ చేసి ఎలాంటి పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కాలనీలకు కొత్త వ్యక్తులు వస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కాలనీవాసులకు సూచించారు. కార్యక్రమంలో టౌన్ సీఐ రాజేంద్రప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్‌రావుతో పలువురు ఎస్ఐలు, కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్



నవతెలంగాణ-బెజ్జూరు

వచ్చేనెల 7లోగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి చావు డప్పు తప్పదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో లక్ష డప్పులు-వేల గొంతులు మహాప్రదర్శనలో భాగంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి తక్షణమే ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్న వారికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని దీనికి తగిన గుణపాఠం చెప్పే సమయం కూడా దగ్గర ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం గ్రామ గ్రామాన లక్ష డప్పులు వేల గొంతులు మహాప్రదర్శన చేపడుతున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోంద్ర బ్రహ్మయ్య, నాయకులు శ్రీనివాస్, శ్రీశైలం వెంకటేష్, బాపు లచ్చన్న, వెంకటేష్, అనిల్, సత్యనారాయణ, భాస్కర్ ఉన్నారు.

నేడు జిల్లాలో రాష్ట్ర మంత్రి పర్యటన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 13న రాష్ట్ర గ్రామీణ నీటి సరఫరా, పంచాయితీ రాజ్, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జిల్లాలో పర్యటించనున్నట్లు మినిస్టర్ పీఏ సతీష్ బండారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న ఉదయం 8.15 గంటలకు రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆర్చ్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని 9 గంటలకు ఆసిఫాబాద్ మండలం జనకాపూర్ గ్రామంలో బాలసదన్, వాంకిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల నుండి జూనియర్ కళాశాలకు అప్‌గ్రేడ్ చేసేందుకు శంకుస్థాపన, ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రం ఆవిష్కరణ, జనకాపూర్‌లోని సబ్ జైల్ జంక్షన్‌లో రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో పాల్గొని 10.40 గంటలకు జోడేఘాట్‌లో పర్యాటక శాఖ ప్రాజెక్టుల శంకుస్థాపన, మధ్యాహ్నం 12.10 గంటలకు కెరమెరి మండలం కోట పరందోలి గ్రామంలోని జంగుబాయి ఆలయం, జాతర సందర్శన కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
సోమవారం | జనవరి 13, 2025 | www.navatelangana.com

మండలవాసికి సామాజిక సేవ అవార్డు

నవతెలంగాణ-లక్సెట్టిపేట



మండలంలోని శాంతపూర్ గ్రామానికి చెందిన లింగంపెల్లి వెంకటేష్‌కు సామాజిక సేవ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా ఆయనకు ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాల్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సత్యరాజ్ చేతులమీదుగా అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి నాకు ఈ అవార్డు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, ఇకముందు కూడాసామాజిక సేవలో పాల్గొని మంచి కార్యక్రమలు చేస్తానని అన్నారు. ఈ అవార్డు అందినచిన క్రీడా శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బర్డ్ వాచ్‌కు తరలి వచ్చిన పక్షి ప్రేమికులు

నవతెలంగాణ-జన్నారం



మండలంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బర్డ్ వాచ్‌కు పలు ప్రాంతాల నుంచి పక్షి ప్రేమికులు భారీగా తరలివచ్చారు. అడవులు, వన్యప్రాణులపై అవగాహన కల్పించేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో బర్డ్ వాక్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అటవీ పరిధిలోని బైసన్ కుంట, తదితర ప్రాంతాలలో పర్యాటకులకు అటవీ అధికారులు పక్షులు, తదితర వాటి గురించి వివరించారు. పర్యాటకులతో అటవీ ప్రాంతం సందడిగా మారింది. వచ్చిన పక్షి ప్రేమికులు వారి కెమెరాలలో రంగురంగు పక్షులను బంధించుకున్నారు. ఈ బర్డ్ వాచ్ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని ఇన్‌చార్జి ఎఫ్ఆర్ఓ సుష్మారావు తెలిపారు. వచ్చిన పక్షి ప్రేమికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. అటవీ శాఖ అధికారులు పక్షి ప్రేమికులు పాల్గొన్నారు.

సెలవు దినాల్లో పాఠశాల నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్



ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా సెలవు దినాల్లో పాఠశాలను నడిపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్ డిమాండ్ చేశారు. ఆదివారం నస్పూర్ మండలంలో నడిపిస్తున్న ప్రయివేటు పాఠశాలపై మండల విద్యాధికారికి ఫిర్యాదు చేసి మూసి వేయించారు. ఈ సందర్భంగా అభినవ్ మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులను ట్యూషన్ పేరిట ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించిన్నప్పటికి పట్టించుకోకుండా ఇష్టారీతిన తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడమే కాకుండా, మరలా పునరావతం కాకుండా చూడాలని అన్నారు.

కబడ్డీ విజేత అంకత్‌పల్లి జట్టు

నవతెలంగాణ-లక్సెట్టిపేట

రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద కప్ కబడ్డీ విజేతగా అంకత్‌పల్లి జట్టు నిలిచింది. ఈ టోర్నమెంట్‌ను బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ప్రారంభించగా మొత్తం టోర్నమెంట్‌లో 52 జట్లు పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌కు కన్నెపల్లి మరుగు అంకత్ పల్లి గ్రామ జట్లు ఫైనల్‌కి చేరాయి. ఫైనల్ మ్యాచ్‌కు రఘునాథ్ వెరబెల్లి హాజరై ఇరు జట్ల క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఇరు జట్లు మధ్య హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో చివరగా అంకత్‌పల్లి జట్టు విజయం సాధించగా, కన్నెపల్లి జట్టు రన్నర్‌గా నిలిచింది. విన్నర్ జట్టుకు రఘునాథ్ రూ.10 వేల కాష్ ప్రైజ్, విన్నర్ ట్రోఫీ అందించారు. అదే విధంగా రన్నర్‌గా నిలిచిన కన్నెపల్లి జట్టుకు రూ.5 వేల కాష్ ప్రైజ్, రన్నర్ ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు హరి గోపాల్, నాగిరెడ్డి హేమంత్‌రెడ్డి, రజనీష్ జైన్, గుండా ప్రభాకర్, రమేష్ జైన్, బుద్దే లక్ష్మణ్, గురువయ్య, గోపతి రాజన్న, ఎనగందుల కృష్ణ మూర్తి, స్వామిరెడ్డి పాల్గొన్నారు.

సమాజానికి పోస్టుమార్టం చేసిన కవి అలిశెట్టి

నవతెలంగాణ-నస్పూర్

తెలంగాణా ప్రాంతంలోని మధ్య తరగతి జీవుల బతుకుల్ని పరిశీలించి, ఎనభై, తొంభై దశకాల్లోని సమాజానికి పోస్టుమార్టం చేసి ఆనాటి రుగ్మతల్ని సమాజానికి చాటిన కవి అలిశెట్టి ప్రభాకర్ అని పలువురు కవులు అన్నారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద అలిశెట్టి ప్రభాకర్ జయంతి సందర్భంగా ఆయనకు పలువురు కవులు సాహితి అభిమానులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళ్లు అర్పించి అతని జీవిత చరిత్రను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కవులు ముత్యం నాగవర్మ, శ్రీమన్నారాయణ, అల్లాడి శ్రీనివాస్, పెద్ది భరత్, తుమ్మల లక్ష్మారెడ్డి, సాహిత్యాభిమానులు మహ్మద్ ఇబ్రహీం, కొండయ్య, దేవీ సత్యం, జైపాల్ సింగ్, కమల్, జయరావు, సమ్మ రాజయ్య, అంజయ్య, ఖలీల్ పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెట్టి శ్రీధర్‌కు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-కాసిపేట

ఇటీవల నూతనంగా ఎన్నికైన కాసిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెట్టి శ్రీధర్‌ను మున్నూరుకాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానిచారు. ప్రజలకు, ప్రభుత్వంకు వారధిగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రౌతు సత్తయ్య, సిద్ధం బాపు, సిద్ధం తిరుపతి, అగ్గు శ్రీనివాస్, భారతాని సతీష్, జిల్లా యూత్ అధ్యక్షులు తేంద్ర శ్యాం, మండల అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ము సతీష్, ఉపాధ్యక్షులు ఉస్కమల్ల గోపాల్, మచ్చ అశోక్, కోశాధికారి చింతల భీమయ్య, కార్యదర్శి కాసు సురేందర్, అధికార ప్రతినిధి పెద్దపల్లి శంకర్, గౌరవాధ్యక్షులు మడిపెల్లి తిరుపతి, ముఖ్య సలహాదారులు నారిశెట్టి వెంకన్న, అట్టెపల్లి శ్రీనివాస్, మైదం రమేష్, ఇంగు నారాయణ, శ్రీనివాస్, రవి, స్వామి, రాజేందర్ పాల్గొన్నారు.

26న మున్నూర్ కాపు సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-కాసిపేట

మున్నూర్ కాపు సంఘం మండల నూతన కార్యవర్గం ఎన్నికలు ఈ నెల 26న నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం అధ్యక్షుడు అగ్గి సత్తయ్య తెలిపారు. ఆదివారం కాసిపేట మండలం దేవాపూర్ సల్పాలవాగు సమీపంలోని సీతారామ, ఆంజనేయ దేవాలయం వద్ద ఆదివారం కాసిపేట మండల మున్నూరుకాపు సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వాహకులుగా సిద్ధం తిరుపతి, భారతాని సతీష్, ఇంగు నారాయణ, చింతల భీమయ్య, సూరం కిషన్‌లను ఎన్నుకున్నారు. ఐదుగురితో కూడిన ఈ నిర్వాహక కమిటీ నిర్ణయం మేరకే ఎటువంటి నిర్ణయమైనా వారు తీసుకునే విధంగా అధికార బాధ్యతలు ఇచ్చారు. ఎన్నికల పరిశీలకులుగా కూకట్ల రాజేష్, అలుగం సురేశ్, చెట్టి శ్రీధర్‌లు వ్యవహరించనున్నారు. వీరి ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ, విధి విధానాలు, ఎన్నిక సమయం, స్థలం తదితర అంశాలు ఎన్నికల నిర్వహణ కమిటీ నిర్ణయం మేరకు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించేందుకు తీర్మానం చేసి వారికి బాధ్యతలను అప్పగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రౌతు సత్తయ్య, సిద్ధం బాపు, సిద్ధం తిరుపతి, అగ్గు శ్రీనివాస్, తేంద్ర శ్యాం, అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ము సతీష్, ఉపాధ్యక్షుడు ఉస్కమల్ల గోపాల్, మచ్చ అశోక్, కోశాధికారి చింతల భీమయ్య కార్యదర్శి కాసు సురేందర్, అధికార ప్రతినిధి పెద్దపల్లి శంకర్, గౌరవాధ్యక్షుడు మడిపెల్లి తిరుపతి, ముఖ్య సలహాదారులు నారిశెట్టి వెంకన్న, అట్టెపల్లి శ్రీనివాస్, మైదం రమేష్, పోతురాజుల గౌరయ్య పాల్గొన్నారు.

ఎస్టీపీపీకి వరుసగా ఆరు అవార్డులు

- తాజాగా సేఫ్టీ అవార్డు సొంతం

నవతెలంగాణ-జైపూర్



జైపూర్ ఎస్టీపీపీ అందిస్తున్న ఉత్తమ సేవలకు గుర్తింపుగా అవార్డుల పరంపర కొనసాగుతోంది. వరుసగా ఆరు అవార్డులు అందుకోగా తాజాగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రతిష్టాత్మక గ్రీన్ ఎన్విరో సేఫ్టీ-2025 అవార్డును సొంతం చేసుకుంది. ఈ అవార్డును శనివారం రాత్రి ఢిల్లీలో ఎస్టీపీపీ డీజీఎం పంతులా నాయక్ అందుకున్నారు. 2,600 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) 2025కు సంబంధించి సేఫ్టీ ఎక్సలెన్సీ పవర్ థర్మల్ సెక్టార్ విభాగంలో గ్రీన్ ఎన్విరో సేఫ్టీ గోల్డ్ అవార్డును ప్రదానం చేశారు. అదేవిధంగా కొత్తగూడెం రెన్యూవబుల్ ఎనర్జీ సెక్టార్ విభాగంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టుకు బెస్ట్ సేఫ్టీ ఇన్నోవేషన్స్ టెక్నాలజీ-రెన్యూవేబుల్ ఎనర్జీ సెక్టార్ విభాగంలో గ్రీన్ ఎన్విరో సేఫ్టీ అవార్డును సొంతం చేసుకుంది. ఢిల్లీ వేదికగా ఫైర్ సర్వీస్, సివిల్ డిఫెన్స్ అండ్ హోంగార్డ్స్ డైరెక్టర్ జనరల్ (గృహ మంత్రిత్వ శాఖ) వివేక్ శ్రీవస్తవ్ చేతులు మీదుగా ఎస్టీపీపీ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఈఅండ్ఎం దరావత్ పంతులా నాయక్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఈఅండ్ఎం ఢిల్లీ కార్యాలయం ప్రతినిధి అవినాష్ దుబే, ఎస్ఈ సేఫ్టీ పులి సురేష్‌లు ఈ అవార్డులు అందుకున్నారు.

ఎస్టీపీపీకి కొనసాగుతున్న అవార్డుల పరంపర

జైపూర్ ఎస్టీపీపీకి అవార్డుల పరంపర కొనసాగుతుంది..ఇటీవల ఢిల్లీ వేదికగా కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్సీ వారు జాతీయ పవర్ జనరేషన్ వాటర్ మేనేజ్‌మెంట్ అవార్డు-2025ను ప్రధానం చేసింది. అదే విధంగా మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ గోవాలో ఏర్పాటు చేసిన వాటర్ ఆప్టిమైజేషన్ అవార్డు-2025 వేడుకల్లో భాగంగా జైపూర్ ఎస్టీపీపీకి రెండు అవార్డులు ప్రకటించింది. 500 మెగావాట్ల పైన బొగ్గుతో నడుపబడే పవర్ ప్లాంట్‌ల క్యాటగిరీలో బెస్ట్ వాటర్ ఎఫిషియెంట్ అవార్డును పదానం చేసింది. అదేవిధంగా బెస్ట్ జీరో లిక్విడ్ డిశార్జ్ ప్లాంట్‌ల క్యాటగిరిలో బెస్ట్ జీరో లిక్విడ్ డిశార్జ్ ప్లాంట్ ఆఫ్ దీ ఇయర్ అవార్డును ప్రదానం చేసింది.

వినుత్న ప్రయోగాల ఫలితంగా పురస్కారాలు

సింగరేణి సోలార్ విద్యుత్ బృందంతో పాటు సింగరేణి థర్మల్ విద్యుత్ బృందం వినూత్న ఆలోచనలు, ప్రయోగాలతో సురక్షిత పని తీరుతో పురస్కారాలు పొందుతున్నామని సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్, డైరెక్టర్ ఆపరేషన్స్ సత్యనారాయణరావు, ఎస్టీపీపీ ఎగ్జిగ్యూటీవ్ డైరెక్టర్ రాజశేఖర్ రావు తెలిపారు. పవర్ విభాగంలో జీరో యాక్సిడెంట్, సురక్షిత ప్రణాళికలు, ఆధునిక సాంకేతిక వినియోగం, పరిసరాల పరిరక్షణ పట్ల తీసుకుంటున్న చర్యలకు గుర్తింపు దక్కుతోందని అభిప్రాయపడ్డారు.

ఎస్సీ వర్గీకరణలో నేతకానిలకు ప్రాధాన్యత కల్పించాలి



నవతెలంగాణ-జన్నారం

ఎస్సీ వర్గీకరణలో నేతకాని కులస్తులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని నేతకాని మహార్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయినీ ప్రసాద్ నేత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్‌పీఎన్ కన్వెన్షన్ సెంటర్లో నేతకాని కులసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన నేతకానిల మండల స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ అంశం పట్ల నేతకానిల అభిప్రాయాన్ని తెలియజేశారు. ఎస్సీ కులాల వర్గీకరణ అనేది కేవలం 2 సోదర కులాలకు సంబంధించిన అంశంగా పరిగణించకుండా దానిలో ఉన్న 59 కులాల అభిప్రాయాన్ని, నివేదికలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోనికి తీసుకొని ముందుకు సాగాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ పట్ల నేతకానిలు 100 శాతం వర్గీకరణ జరగాలని కానీ అది రాజ్యాంగబద్ధంగా ఎవరి జనాభా దమాషా ప్రకారం వారిని గుర్తించి రిజర్వేషన్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేతకానిలను ప్రత్యేక గ్రూపుగా గుర్తించి, కేటగిరీ డీలో నేతకానీలను చేర్చి 5 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో నేతకానిల ఆత్మగౌరవ సభను జన్నారం మండల కేంద్రంలో పెద్దఎత్తున ఏర్పాటు చేయనున్నట్లు దానికి కుల సంఘపెద్దలు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ వెంకటేష్ నేత, మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, అలాగే ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జాడి ముసలయ్య, ముడిమడుగుల శంకర్ హాజరైతునట్లు తెలిపారు. ఈ సభలో నేతకాని కులస్తులందరూ భాగ్యస్వామ్యమై పెద్దఎత్తున తరలిరావాలని ఆ సభ విజయవంతం చేసేదిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నేతకాని కులసంఘం రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్, మండల అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్, పట్టణ అధ్యక్షుడు దుర్గం వసంత్, నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వినోద్, సీనియర్ నాయకులు జునుగురి మల్లయ్య బండారి స్వామి, దత్తు కృష్ణ, నీలం రాజన్న, హనుమయ్య పాల్గొన్నారు.

సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-జైపూర్



వ్యక్తిగత జీవితంలో సమాజం పట్ల అవగాహణ కలిగి ఉండాలని భీమారం ఎస్ఐ శ్వేత అన్నారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి భీమారం మండలం గోత్రాలగూడెం గ్రామస్థులతో సమావేశమయ్యారు. సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ సూచనల మేరకు గ్రామీణులకు సైబర్ నేరాలపై అవగాహణ కల్పిస్తున్నారు. అంతే కాకుండా వాహణాలు నడుపుతున్నప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. అదేవిధంగా రోడ్ సేఫ్టీ, మహిళలపై జరుగుతున్న నేరాలు, బాల్య వివాహాల విషయాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఎలాంటి ఆపద ఎదురైనా వెంటనే 100 నెంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. దీనికి ముందు గ్రామస్థులతో మాట్లాడుతూ స్థానిక సమస్యలు అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, హోంగార్డు సదాశివ్, లస్మయ్య ఉన్నారు.

కోడి పందాల స్థావరంపై పోలీసుల దాడి

- 10 పందెం కోళ్లు, 7 మొబైల్ ఫోన్లు, రూ. 59,780 నగదు స్వాధీనం

నవతెలంగాణ-జైపూర్



కోటపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి బొప్పారం గ్రామ శివారులోని కోడి పందాల స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. బొప్పారం శివారు రక్షిత అటవీ ప్రాంతంలో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు అందిన ముందస్తు సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. స్థానిక ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం కోడి పందాల స్థావరంపై దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుండి 10 పందె కోళ్లు, 7 మొబైల్ ఫోన్లు, రూ. 59, 780 నగదును స్వాధీనం చేసుకున్నారు.. కోడి పందాలు నిర్వహిస్తూ పట్టుబడిన వారిలో కొండంపేట్ గ్రామానికి చెందిన జనగామ మల్లయ్య, పోట్టాల రాజేందర్, సునాట్కారి రాజేష్, నాగంపేట్‌కు చెందిన దుర్గం రమేష్, చిప్పకుర్తి బాపు, కొండపేటకు చెందిన వెంకట్, కల్మల్‌పేట్‌కు చెందిన గాండ్ల రవిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారికి చెందిన 4 మోటార్ సైకిళ్లు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

బీడీ కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలి



నవతెలంగాణ-జన్నారం

బీడీ కార్మికులకు పీఎఫ్‌తో పాటు పెన్షన్లు ఇవ్వాలని సీఐటీయూ కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సీఐటీయూ ఆఫీసులో, బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ముందుగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన బీడీ కార్మికుల నుండి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత పది సంవత్సరముల నుండి బీడీ కార్మికులకు పీఎఫ్ ఇవ్వడం లేదని, పెన్షన్లు ఇవ్వడం లేదని 2014 ఫిబ్రవరి 28వ కటాఫ్ డేటు తొలగించి బీడీ కార్మికులకు అందరికీ ఇవ్వాలని, దాని కోసం పోరాటాలు చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అంబటి లక్ష్మన్, దాసండ్ల రాజన్న మిర్యాల విజయ, అంబటి ప్రమీల, పాత సువర్ణ, ముల్కాల లక్ష్మి, దిగుట్ల రాజేశ్వరి గోపాల సత్యవ్వ, గోపాల రాణి పాల్గొన్నారు.

మున్నూరు కాపు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ నస్పూర్

నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం మున్నూరు కాపు సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీపతి సురేష్ అధ్యక్షతన మున్నూరు కాపు సంఘం నూతన క్యాలెండర్‌ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె భూమేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ తోట శ్రీనివాస్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులున్నారని చెప్పారు. బీసీలు రాష్ట్రంలో 56 శాతం ఉన్నారని, అందులో 18 శాతం మున్నూరు కాపులున్నారని పేర్కొన్నారు. వెంటనే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపులు ఐక్యతోనే రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. కాపులను ఐక్యం చేయడంలో క్యాలెండర్ ఎంతగానో ఊతమిస్తుందన్నారు. సంఘం బలోపేతానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీపతి బాపురావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరెండ్ల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ల రాజేశం, పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు మైదం రామకృష్ణ పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక చేయూతనందించాలి



నవతెలంగాణ-నస్పూర్

రెడ్డి కులస్తుల్లో ఉండే పేదలకు ఆర్థికంగా, విద్యాపరంగా చేయూతనందించాలని రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. ఆదివారం సీసీసీలోని ప్రయివేటు ఫంక్షన్ హాల్లో ఆ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నూతన కమిటీని పరిచయం చేశారు. ఈ సందర్భంగా సంఘం నస్పూర్ గౌరవ అధ్యక్షుడు అనుమాండ్ల వెంకట్ రెడ్డి, అధ్యక్షుడు మోతె రాఘవరెడ్డి, జిల్లా కార్యదర్శి గొట్టం తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ, రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం స్థాపించిన నాటి నుంచి అనేక సహాయ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రెడ్డిలు అంటే ఆర్థికంగా స్థిరపడిన ఉన్నత వర్గమనే భావన సమాజంలో ఉందని, కానీ రెడ్డిల్లోనూ పేదలున్నారని తెలిపారు. వారిని ఆదుకునేందుకు అందరం కలిసికట్టుగా ఉంటూ సాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం ఇటీవల ఏర్పాటైన నస్పూర్ మున్సిపాలిటీ రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం కమిటీని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జిలా ఉపాధ్యకుడు దూదిపాల విజయపాల్ రెడ్డి, గౌరవ సలహాదారులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాకాల మహిపాల్ రెడ్డి, కోశాధికారి చెరుకు చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కెడిక ప్రకాష్‌రెడ్డి, పుప్పిరెడ్డి బాపురెడ్డి పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం వివేకానందుడు

నవతెలంగాణ-నస్పూర్

ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన భారత పౌరుడు స్వామి వివేకానందుడని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి మాట్లాడుతూ స్వామి వివేకానంద సన్మార్గాన్ని ఆచరించి ప్రజలకు, ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలిచారని, ఆయన చూపిన మార్గం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని, హిందువుల ఔనత్యాన్ని వివరిస్తూ సర్వమత మహాసభలో తన ప్రసంగంతో భారతీయులను మేల్కొల్పారని అన్నారు. స్వామి వివేకానంద స్పూర్తిగా యువత ముందుకు సాగాలని అన్నారు. అనంతరం



మందమర్రి లో..



జాతీయ యువజన అవార్డు గ్రహీత టి. సత్తయ్యతో పాటు మార్వాడి యువ మంచ్, యువతరం, రక్త దాన స్వచ్ఛంద సంస్థలు, సమాజంలో ఉత్తమ సేవలు అందించిన స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ప్రతినిధులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, జిల్లాలోని దాదాపు 20 స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

భారత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహ నీయుడు స్వామి వివేకానంద అని, అతని స్ఫూర్తితో యువత రాణించాలని బీజేపీ నస్పూర్ పట్టణ అధ్యక్షుడు సత్రం రమేష్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం సీసీసీ కార్నర్‌లో వివేకానందుని చిత్రపటానికి పూల మాల వేసి, నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పబ్బతినేని కమలాకర్ రావు, కేశెట్టి నాగేశ్వరరావు, పోన్నవేని సదయ్య, కుర్ర చక్రవర్తి, కాదస్ భీమయ్య, మద్ది సుమన్, రవణవేణి శ్రీనివాస్, భద్రి శ్రీకాంత్, సత్యనారాయణ, నరేందర్, తిరుపతి, సుజిత్, రవి, రత్నం, రాకేష్, శ్రావణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జన్నారం : జన్నారం స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద 162వ జయంతి వేడుకలను, పొనకల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు దుమల్ల రమేష్, ఉపాధ్యాక్షుడు రాజలింగు, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఎల్లయ్య, కృష్ణ, రాయినర్సు, ఉదయ్, ప్రవీణ్, శివకుమార్, సురేష్ అరుణ్, జైకుమార్, రేవంత్, ఎనోస్, అభి, ఆదిత్య, చరణ్ పాల్గొన్నారు.

మందమర్రి : ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను మార్కెట్ ఏరియాలో ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాప అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్, పట్టణ అధ్యక్షుడు నాదిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, ఎండి జావిద్ పాషా, మాయ రమేష్, సతీష్, రమేష్ పద్వీరాజ్, షారుక్ పాల్గొన్నారు.



జన్నారంలో..

ఎనిమిదేండ్ల బాలునిపై కుక్క దాడి

నవతెలంగాణ-కెరమెరి



మండల కేంద్రంలో 8 ఏండ్ల బాలునిపై కుక్క దాడి చేసి గాయపరిచింది. దాదిగూడకు చెందిన సిడాం కట్టు మండలంలోని జన్కాపూర్‌లో ఓ వ్యక్తి వద్ద పాలేరుగా పని చేస్తున్నాడు. జంగుబాయి ఉత్సవాల నేపథ్యంలో స్వగ్రామానికి వెళ్లేందుకు మండల కేంద్రానికి భార్య, కుమారుడు జంగు(8)తో కలిసి వచ్చారు. కుమారునికి రూ.10 ఇవ్వగా సదరు బాలుడు తిను భండారాలు కొనుక్కునేందుకు పక్కనే ఉన్న దుకాణానికి వెళ్లాడు. అంతలోనే బాలునిపై ఓ కుక్క దాడి చేసి ముక్కు, చేతిపై గాయపర్చింది. గమనించిన సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు రాథోడ్ రమేష్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

గెలుపోటములు సహజం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



క్రీడల్లో గెలుపొటములు సహజమని మాజీ ఎంపీపీ గంద్రత్ రమేష్ అన్నారు. మండలంలోని ఖండాల గ్రామంలో జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ముగింపులో ఆయన పాల్గొన్నారు. అనంతరం మొదటి బహుమతి తుమ్మగుడ రూ.18000, ద్వితీయ బహుమతి సమ్మక్క రూ.12000, తృతీయ బహుమతి ఖండాల రూ.6000 గ్రామాలకు చెందిన టీంలకు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సేవ్వ లక్ష్మి జగదీష్, కుమ్రరాజు, ప్రకాష్, సుంగు, మొత్తిరాం, అంకుశ్, బుచ్చన్న, ఖండాల గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని కన్నర్‌గాం గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ ప్రశాంత్‌కు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి స్థావరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడులో నలుగురు పట్టుబడగా మరో నలుగురు పారిపోయినట్లు తెలిపారు. పట్టుబడిన నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. వారి వద్ద నుండి రూ.4200 నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. పేకాట స్థావరాలు ఏర్పాటు చేసుకుని ఆడుతున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మహిముద్ మరణం పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-ఇచ్చోడ



ఇచ్చోడ బ్లాక్ అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహిముద్ ఖాన్ అకాల మరణం పార్టీకి తీరని లోటని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. శుక్రవారం రాత్రి గుండెపోటుతో మహిముద్ ఖాన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఆదివారం మండల కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బొరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చోడ బ్లాక్ అధ్యక్షుడిగా పార్టీలో చురుకైన పాత్ర పోషించిన మహిముద్ ఖాన్ ఇంకా లేరన్న విషయం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ సత్యవతి కోటెష్, ఇచ్చోడ, సిరికొండ మండలాల అధ్యక్షులు ముస్కు నారాయణ రెడ్డి, షేక్ ఇమామ్, రహిముద్దీన్, చంద్రయ్య, లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, బోథ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, ఆసిఫుల్లా ఖాన్, ముస్తాఫా, ఛౌహన్ శేషురావ్, షాదుల్లా, ఇచ్చోడ యూత్ ప్రెసిడెంట్ క్రాంతి కిరణ్, టౌన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, సద్దాం, రెండ్ల రాజన్న, అలీం, ఫేరోజ్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్



ఆటో డ్రైవర్లు, యజమానులు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై అప్పారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో డ్రైవర్లు, యజమానులు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్‌లు తప్పకుండా తీసుకోవాలన్నారు. రాత్రి, పగలు ప్రజలకు సేవలు అందిస్తున్న ఆటో డ్రైవర్లు అభినందనీయులన్నారు. ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోవద్దన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మత్యం తాగి డ్రైవింగ్ చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో వాహనదారులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నేరడిగొండ



మండల కేంద్రానికి చెందిన కిషన్ రూపవత్ 38 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా సేవాలందించి ఆదివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొని ఆయన్ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక గిరిజన విద్యార్థులను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయుడిగా కిషన్‌కు అందిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సురేందర్, శ్రీధర్ రెడ్డి, ప్రతాప్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన గజేందర్

నవతెలంగాణ-బోథ్



మండలకేంద్రంలోని లాల్ పిచ్ మైదానంలో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ బొడ్డు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, నాయకులు ఉమేష్, అరుణ్ రెడ్డి, గడ్డల నారయణ, రాజురెడ్డి, షాకీర్, ఆసిఫ్, వంశీరెడ్డి, రహిమొద్దీన్, అభిరెడ్డి, సద్దాం పాల్గొన్నారు.

గ్రంథాలయంలో జాతీయ యువజన దినోత్సవం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

డా. అప్పాల కావేరీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణంగా జాతీయ యువజన దినోత్సవాన్ని స్థానిక డా.కావేరీ గ్రంథాలయంలో నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డా. అప్పాల కావేరి ఫౌండేషన్ కోఆర్డినేటర్ పోలీస్ భీమేశ్, లైబ్రరీయన్ దీపక్ రెడ్డి, పాఠకులు మల్లేష్, సత్యనారాయణ, పూజ, సౌమ్యా సంధ్య, శ్రీనిత, నిఖిత, సనయా, అరుణ్, సతీష్ స్వామీ, టీనా పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2025 సంవత్సరానికి 100 సీట్లకు ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రశాంత్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలలో 7 తరగతి నుండి 9వ తరగతిలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

చలికాలం.. స్వేటర్లకు భలే గిరాకీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



చలికాలం వచ్చిందంటే చాలు స్వేటర్ల కోసం ప్రజల కండ్లు వెతుకుతుంటాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా చలి ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదవుతున్నాయి. చలి తీవ్రత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు చెప్పడంతో వెచ్చదానం కోసం జనాలు స్వెటర్ల కొనుగోళ్లకు బారులు తీరుతున్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా రాంలీలా మైదానం వద్ద ప్రత్యేకంగా స్వేటర్ల దుకాణాలు వెలిశాయి. రంగురంగుల ఉన్ని దుస్తులతో పాటు రంగ్గులు, దుప్పట్లు, టోపీలు, మఫ్లర్లు, చేతి బ్లౌజులు కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అదే విధంగా వివిధ డిజైన్లు, వేరైటీలతో ప్రజలను ఆకర్షితున్నాయి. జనవరిలో ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయిలో నమోదవుతాయి. నవంబర్ రెండవ వారం నుంచి చలి తీవ్రత కనిపించింది. ఇటీవల వారం రోజుల పాటు తుఫాన్ కారణంగా వెచ్చగాలులు వచ్చి రెండు రోజుల నుంచి వాతావరణంలో మళ్లీ మర్పులు చేసుకున్నాయి. దీంతో రాష్ట్రంలో అతితక్కువగా ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్‌లో నమోదయ్యాయి. ఈ క్రమంలోనే ప్రజలు చలి నుంచి రక్షణ కోసం స్వెటర్లను కొనుగోళుచేసేందుకు బారులు తీరుతున్నారు. జనవరి మొదటి వారంలో చలి పెరిగింది. రెండు రోజులుగా చలి తీవ్రత తగ్గింది. ఏది ఎమైన చలి కాలంలో స్వేటర్లకు గిరాకీ పెరిగిందని చెప్పొచ్చు.

క్రీడా స్ఫూర్తిని నిజజీవితంలో అలవర్చుకోవాలి

- ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

క్రీడల్లో గెలుపోటములు సహజంగా ఉంటాయి నిజ జీవితంలో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని హెడ్ క్వార్టర్స్‌లో మీడియా పోలీసుల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. గెలిచిన పోలీస్ టీం సభ్యులతో పాటు మీడియా సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో పోలీసులు, ప్రెస్ మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు కూడా క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. శారీరక శ్రమతో పాటు మానసికోల్లాసం కోసం క్రీడలను ఎంచుకోవాలని, ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, నిజ జీవితంలో కూడా వీటిని ప్రతి ఒక్కరు అలవర్చు కోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోడి పందాల స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ మండలంలోని రాస్పెల్లి గ్రామ శివారులో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో ఆదివారం టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేశ్ రెండు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 10 మందిని పట్టుకోగా మరికొంతమంది పరారయ్యారు. వీరి నుండి నాలుగు పందెం పుంజులు(ఒక్కటి కత్తి గాటుకు తగిలి చనిపోయి ఉంది), రూ.3,020 నగదు, 10 మోటర్ బైక్స్, 6 మొబైల్స్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకొని ఈజ్‌గాం పోలిస్ స్టేషన్‌లో అప్పగించినట్టు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. పట్టుబడ్డ వారిలో గజ్జిగూడకు చెందిన తొగరి సాంబయ్య, గజ్జి అంజయ్య, ధరణి జనార్దన్, మదాసు ఇంద్రసేను, రాస్పెల్లికి చెందిన నాగోషి రామయ్య, నగోషి సురేందర్, పెరక లింగమూర్తి, లగోటి దిలీప్, జెండగూడకు చెందిన సదుల్ల ముత్తయ్య, నాస్పూరి రాజు ఉన్నట్టు టాస్క్ ఫోర్స్ సీఐ వివరించారు. దాడులలో కానిస్టేబుళ్లు రమేష్, మధు, దేవేందర్, సంజీవ్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ధర్మయుద్ధంలో భాగస్వామ్యం కావాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎస్సీ వర్గీకరణ అనే ధర్మ యుద్ధ పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ అన్నారు. ఆదివారం శాంతినగర్ లో ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని ఎల్లన్న మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై శాంతినగర్ కాలనీ కమిటీని ఎన్నుకున్నారు. త్వరలో ప్రతి గ్రామానికి మాదిగ కళాకారుల బృందం రాబోతుందని అలాగే ఈనెల 22న జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ వస్తున్నారన్నారు. ఫిబ్రవరి 7న వేల గొంతులు, లక్షల డప్పులతో భారీ ప్రదర్శన హైదరాబాద్‌లో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలు జయప్రదం కోసం పాల్గొని వర్గీకరణ అమలయ్యే వరకు ముందడుగు వేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈఎఫ్ జిల్లా నాయకులు గుర్రాల ఆశన్న, టౌన్ ఇన్చార్జి, మడపెల్లి మనోజ్, జిల్లా నాయకులు దుబ్బాక సంజీవ్, ఈరగోళ్ల శ్రీహరి ఉన్నారు.

శాంతినగర్ నూతన కమిటీ

ఎమ్మార్పీఎస్ శాంతినగర్ కమిటీ అధ్యక్షులుగా పెద్దింటి సూర్యప్రసాద్, ఉపాధ్యక్షులుగా మల్యాల రవి, ప్రధాన కార్యదర్శిగా వసుల శ్రీనివాస్, కార్యదర్శిగా బీ దాసరి రాజు, సంయుక్త కార్యదర్శిగా రొడ్డ రవి, ప్రచార కార్యదర్శులుగా రోడ్డ రమేష్, ఏల్పుల రమేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా బట్టు అరుణ్, కార్యవర్గ సభ్యులుగా పెద్దింటి మురళి, నడికుంట కృష్ణ, గణేష్, అశోక్, అభిలాష్, ముక్తేశ్వర్, విలాస్, రాజలింగు, గౌరవ సలదారులుగా పెంటపర్తి ప్రహ్లాద్, ఎనగందుల రాజలింగు, కడదారపు దేవన్న, రామును ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రకటించారు. అనంతరం నూతన కమిటీని సత్కరించారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు.

ప్రాణాన్ని కాపాడిన నిర్మల్ పోలీసులు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

వివాహిత కుటుంబ కలహాలతో బాధపడుతూ కంచెర చెరువు వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుండగా నిర్మల్ పట్టణ బ్లూ కోర్ట్ సిబ్బంది ఆమెను కాపాడారు. బ్లూ కోర్ట్ పీసీ ఎస్.గణేష్, తిలక్ చెరువు వద్ద ఎవరో ఉన్నారనే డయల్ 100 కాల్‌తో అక్కడికి చేరుకొని ఆమె ప్రాణాలను కాపాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించి కౌన్సెలింగ్ ఇచారు. ప్రాణాలు కాపాడిన బ్లూ కోర్ట్ సిబ్బందిని ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ప్రశంసించారు.

స్టైల్ సొసైటీ ప్రతినిధులకు సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ స్టైల్ సొసైటీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవ కార్యక్రమాలకు గాను సొసైటీ ప్రతినిధులు కేమ శ్రీకాంత్, భూరే సురేష్‌లను ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ మంత్రి జోగు రామన్నలు శాలువాతో సన్మానించారు. సొసైటీ చేసిన సేవలను అభినందించారు.

ఘనంగ స్వామి వివేకానంద జయంతి

నవతెలంగాణ-కెరమెరి



మండలంలోని సాగర్ ఖేడ ప్రభుత్వ పాఠశాలలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్నారు. సావర్ ఖేడ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి వివిధ గురుకులాల్లో సీటు పొందిన సూపర్ 100 విద్యార్థులు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సూపర్ 100 విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ మండల నూతన అధ్యక్షులుగా బంతిపెల్లి దయాకర్ ఇటీవలే ఎన్నికయ్యారు. కాగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు పాయల్ శరత్, మయూర్ చంద్ర, కేమ శ్రీకాంత్, సాయి గౌడ్, చరణ్ గౌడ్ పాల్గొన్నారు.

క్రషర్‌లో చేయిపడి ఒకరికి గాయాలు

నవతెలంగాణ-బెజ్జూర్

క్రాషర్‌లో చేయి పడి ఒకరికి ఒకరికి గాయాలయ్యాయి. మండలంలోని సలుగుపల్లికి చెందిన రైతు వరి పొలంలో ఆదివారం వరి గడ్డ క్రాషర్‌తో పనులు చేస్తున్నాడు. అకస్మాత్తుగా మిషన్ బెల్ట్‌లో చేయి పడటంతో నైతం శ్రీకాంత్ చేతికి రెండు చోట్ల తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన చుట్టుపక్కాల రైతులు వెంటనే క్ష తగాత్రులను కాగజ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు.

గోలేటి వాసికి డాక్టరేట్

నవతెలంగాణ-రెబ్బెన



మండలంలోని గోలేటికి చెందిన గుల్బమ్ శ్రీధర్ డాక్టరేట్ అందుకున్నారు. ఈ నెల 10న రాజా అన్నమలై మండ్రం చెన్నై లో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటి(అమెరికా) నుండి డాక్టరేట్ అందుకున్నారు. ప్రస్తుతం గుల్బమ్ శ్రీధర్ రామగుండంలోని మైనారిటీ గురుకులంలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీధర్‌కు డాక్టరేట్ రావడం మండలం, జిల్లాకు గర్వకారణమని గ్రామ పెద్దలు, జిల్లా వాసులు కొనియాడారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ముగ్గుల పోటీలు సంస్కృతికి చిహ్నాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సంక్రాంతి సమయంలో మహిళలకు నిర్వహించే ముగ్గుల పోటీలు భారతీయ సంస్కృతికి చిహ్నాలుగా నిలుస్తాయని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి తెలిపారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చరణ్ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి ముగ్గుల పోటీ కార్యక్రమానికి జీసీడీఓ శకుంతల, మాజీ మండల అధ్యక్షుడు బాలేష్ గౌడ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముగ్గులు వేసిన మహిళల నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను రాబోయే తరాలకు తెలియజేయడానికి ముగ్గుల పోటీలు పనిచేస్తాయన్నారు. పండగ సందర్భంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హసద్, ఆత్రం వినోద్, రాపర్తి కార్తిక్, షేక్ కలీం, అనుమాండ్ల సాయి, బండి సాయి, కస్తూరి నిఖిల్, తుమ్మల రగువేర్, దుర్గం రాజేశ్వర్, జంజీరాల కార్తిక్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం మాజీ సర్పంచ్ రాథోడ్ మధుకర్, మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు యుర్వేత రూపదేవ్ ప్రారంభించారు. క్రీడల వల్ల స్నేహ సంబంధంతో పాటు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తోందని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ విష్ణు, గ్రామ మార్కెట్ కమిటీ సభ్యులు కోటగిరి విశాల్, గ్రామ పెద్దలు విద్యారాణి, మహదవ్, యూత్ సభ్యులు శశాంక్, గోపాల్ ఉన్నారు.

కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బోథ్

మండలంలోని కన్గుట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త లక్ష్మణ్ నానమ్మ, మాజీ సర్పంచ్ ఆకుల రాజేందర్, అలాగే బోథ్ పట్టణానికి చెందిన మాజీ వీడీసీ చైర్మన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గొల్ల ఉషన్న అగ్ని ప్రమాదంలో గాయపడ్డ వారిని పలకరించి ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా గ్రామంలో పలువురికి ఇటీవల తేనె తిగల దాడిలో గాయపడ్డ వారిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, నాయకులు బుచ్చన్న, స్వామి, సురేందర్, శ్రీధర్ రెడ్డి, ఎలుక రాజు, సదానంద్, ప్రశాంత్, రమణ గౌడ్, సుభాష్, రఫీ, చంద్రమోహన్, నరేందర్, సోమన్న, సాగర్ రెడ్డి, శంకర్, బాబులాల్ పాల్గొన్నారు.

అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

జీఎస్ఆర్ ఉన్నత పాఠశాల 2008-09 బ్యాచ్ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 15 సంవత్సరాల తర్వాత చేరడంతో జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ చదువు చెప్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం గాంధారి రాజన్న, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీకాంత్, నాగరాజు, శ్రావణ్, ప్రదీప్, సుధీర్, కల్పన, గురువులను సన్మానించారు. అనంతరం ఆటపాటలతో అలరించారు.

సౌత్ ఏషియా పీస్ కాన్ఫరెన్స్‌కు కౌఠ వాసి

బోథ్ : మండలంలోని కౌఠ-బి గ్రామానికి చెందిన యువకుడు వెండి సోమేశ్వర్ ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రాముఖ్యత చాటుతూ ప్రసంగంతో పాటు తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలను యువతీ యువకులతో కలిసి మన కళ నైపుణ్యాలను ప్రదర్శించినందుకు నేషనల్ యూత్ ప్రాజెక్ట్ రాష్ట్రల అధ్యక్షులు కన్నె యదమరాజు చేతుల మీదుగా వివేకానంద జయంతి వేడుకల్లో భాగంగా ప్రశంసలు అందుకున్నారు. దీంతో గ్రామస్తులు ఆయనను అభినందించారు.

ముగ్గుల పోటీలకు విశేష స్పందన

నవతెలంగాణ-జన్నారం



పోనకల్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక స్లేట్స్‌హై స్కూల్ ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీల నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీకి పొన్కల్ మేజర్ గ్రామపంచాయతీ నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. రంగవల్లుల పోటీకి అపూర్వ స్పందన లభించింది. పొనకల్ పట్టణ ప్రాంత ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు మహిళలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో లావుడ్య స్వప్న, జునుగురి శ్వేత, బండారు రవళికి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జన్నారం



కాంగ్రెస్ అధినేత, వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను మండల మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రయివేటు ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలోకాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, నాయకులు లక్ష్మీనారాయణ, సయ్యద్ పసివుల్లా, దాముక కరుణాకర్, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్, సయ్యద్ ఇబ్రహీం, అజ్మీర నందు నాయక్ పాల్గొన్నారు.

దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు

• ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఉట్నూర్

నవతెలంగాణ-ఉట్నూర్

దేశ ఖ్యాతిని ప్రపంచంలోని నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు వివేకానంద చౌక్ వద్ద నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ అపర మేధావి, భరతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకనందా అని అన్నారు. జ్ఞానంతో లోకాన్ని జయించవచ్చని వివేకానంద చెప్పేవారని తెలిపారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, స్వామి వివేకానంద చూపిన మార్గంలో నడువాలన్నారు. వారి ఆలోచనలను సిద్ధాంతాలను మదిలో ఇమడుచుకొని, ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, స్వామి వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : యువత వివేకానంద అడుగుజాడల్లో నడవాలని, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వివేకానంద చౌక్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వామి వివేకానంద తన బోధనలతో యువతను సాన్మార్గంలో నడిపించారాని తెలిపారు. యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి, పేటా అధ్యక్షులు భోజన్న, యువకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : నేటి యువత స్వామీ వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మండలాధ్యక్షులు అరెల్లి రాజలింగం అన్నారు. ఆదివారం స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో వివేకానంద జయంతిని యువజన దినోత్సవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. వివేకానంద దేశ యువతకు అందించిన ప్రతి సందేశాన్ని అలవర్చుకోవాలన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అవలంబించాలని కోరారు. హిందూ దేశ ధర్మాన్ని అమెరికా దేశంలోని చికాగో నగరంలో సందేశాన్ని వినిపించిన మహనీయుడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్వచ్ఛ భారత్ కన్వీనర్ దీపక్ సింగ్ శేఖావత్, మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు రాధిక రాథోడ్, మాజీ జెడ్పీటీసీ పుష్పలత, రాజు, శివ్ కుమార్ పాల్గొన్నారు.

తాంసి : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం భీంపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు అంకం అశోక్ ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. వివేకానంద మన దేశం ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు ఆయన ఎందరికో ఆదర్శ ప్రాయమని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని, యువత దేశ అభ్యున్నతికి దేశ అభివృద్ధికి పాటుపడాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సంజీవ్, రాజు, అశోక్, గణేష్, విష్ణు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ అన్నారు. నిర్మల్ పట్టణంలో ఆదివారం వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వివేకానందుని ప్రవచనాలు యువతరానికి ఎంతో మేలు చేస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని పాటిస్తే జీవితం ప్రశాంతంగా తద్వారా సంఘంలో మంచి వ్యక్తిత్వం గల వాళ్ళ గా నిలబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ కన్వీనర్ మంగళారపు దీక్షిత్, హరీష్, భరత్, మిథున్, నగేష్, కృష్ణ, హరిదాస్, టీజీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో..

వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

హిందూ వాహిని ఆధ్వర్యంలో..

జిల్లా కేంద్రంలోని చింతకుంటవాడ కాలనీలో శివాజీ విగ్రహం వద్ద హిందూ వాహిని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ కాలభైరవ యూత్ అధ్యక్షులు పోగుల హరీశ్ జెండా ఆవిష్కరించారు. నేటి యువత స్వామి వివేకానంద చూపిన మార్గంలో నడవాలని అన్నారు. ఇందులో హిందు వాహిని జిల్లా జనరల్ సెక్రటరీ కందుల హరీశ్ పట్టణాధ్యక్షులు పవన్, మర్రిపెద్ది మహేష్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : మానవ సంబంధాల గురించి స్వామి వివేకానంద ఏ విధంగా ఉండాలో ప్రపంచానికి తెలియజేశారని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. యువతకు స్వామి వివేకానందనే ఎంతో ఆదర్శమని అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని డైట్ ఎదుట గల స్వామి వివేకానంద విగ్రహం వద్ద యువజన సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి పాల్గొన్నారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కేక్కట్ చేసి తినిపించినంతరం పలువురుని సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త భజరంగ్ అగర్వాల్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, ఆదినాథ్, లాలామున్న, ఆధిత్య ఖండేష్కర్, ఉరే గణేష్ పాల్గొన్నారు.

న్యూహౌజింగ్ బోర్డు కాలనీలో...

న్యూహౌజింగ్ బోర్డు కాలనీలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే పాయల శంకర్ ముఖ్యఅథితిగా హాజరై పూజలు చేసినంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూమాలలు వేసి నివాళు లర్పించారు.

రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో...

రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలోనూ స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి విగ్రహానికి పూలామాలలు వేసి నివాళు లర్పించారు.

జెడ్పీ సమావేశ మందిరంలో...

నూతన సంవత్సరంలో మరింత ఉత్సహంతో యువత తమ లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ఆ దిశగా ముందుకు సాగాలని ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి శివరాంప్రసాద్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకోని యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నేషనల్ యూత్‌డే వేడుకలను జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అథితిగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో పాటు ఆయా రంగాల్లో రాణిస్తున్న యువకులకు ప్రశాంసపత్రాలు, మెమోంటోలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి శివరాం ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆదివారం న్యూ హౌసింగ్ బోర్డ్‌లోని వివేకానంద చౌక్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడు చూపిన మార్గంలో యువత నడిచి ఉత్తమ వ్యక్తులుగా ఎదగాలని అన్నారు.

రిమ్స్‌లో...

యువత మహనీయుల చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడువాలని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ సూచించారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని రిమ్స్ మెడికల్ కాలేజ్ అవరణలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జైసింగ్ మాట్లాడుతూ యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడువాలన్నారు. అలాగే ఏబీవీపీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, వైద్యులు, వైద్య విద్యార్థులు, ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ రవి, జిల్లా కోకన్వీనర్ నిఖిల్, నగర కార్యదర్శి కార్తీక్, మనీష్, సాయినాథ్, విగ్నేష్ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని అలాగే ప్రముఖ రచయిత, కవి అలిశెట్టి ప్రభాకర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రపంచ ఆదర్శమూర్తి వివేకానందుడని కవులు, రచయితలు పేర్కొన్నారు. ఇందులో కవులు, రచయితలు దామెర రాములు, నేరెళ్ల హనుమంతు, పత్తి శివప్రసాద్, దేవరావు డా. కృష్ణంరాజు పాల్గొన్నారు.

బేల : భారత ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానందుడని మండలం బీజేపీ అధ్యక్షుడు దత్త నిక్కం పేర్కొన్నారు. ఆదివారం స్వామి వివేకానంద, రాజ మాత జీజాబాయి జయంతి సందర్భంగా బీజేపీ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇంద్రశేఖర్, రాకేష్, సందీప్, నవీన్, జీవన్ పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్ : సంకల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని 162వ స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కాశీ విశ్వనాథ్, కిషోర్, వినోద్, సునీల్, దుబ్బ ప్రవీణ్, శంకర్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్ : యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని బీజేపీ మండల కన్వీనర్ పోరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పర్చ సాయన్న, నాణెం రామణ, అల్కె గణేష్, గజానంద్, చట్ల ఉత్తమ్, జాంసింగ్, ప్రశాంత్, కాల్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ : మండల కేంద్రంలో ఆదివారం వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో యువకులు, బీజేపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు అముల్, నాయకులు, యువకులు బాలాజీ, మానిక్‌రావ్, గంగాధర్, కృష్ణమూర్తి, అమృత్ రావ్, బొడ్డు దత్తు, రంజాన్, రవి, గురుమూర్తి, నడిపి మల్లేష్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నిర్మల్‌టౌన్



బేల



బజార్‌హత్నూర్



ఆదిలాబాద్‌టౌన్

ఆలయ నిర్మాణానికి రూ.41 వేల విరాళం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఆర్థిక సాయాలు అందిస్తున్న పట్టణానికి చెందిన ముడుపు మౌనిష్‌రెడ్డి ఆదివారం పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.41వేలను విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీకి విరాళం అందజేసిన అనంతరం తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం కాలనీవాసులు ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు విలాస్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రామ సుందర్, నరేష్, గంగన్న, పవన్, రమేష్, దౌలత్ ఉన్నారు.

బాధితుడికి రూ.5వేల ఆర్థిక సాయం

ఆదిలాబాద్ రూరల్ మండలం పాచ్చెర గ్రామానికి చెందిన నల్ల దేవన్న ప్రమాదవశాత్తు కిందపడి కంటి చూపు కొల్పయారు. ఈ విషయం తెలుసుకున్న ముడుపు మౌనిష్‌రెడ్డి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు దామోదర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి ఉన్నారు.

ఆలయానికి రూ.51వేల విరాళం

భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గల శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం మౌనిష్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి రంగులు వేయాలని, గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు రంగులు వేయడానికి రూ.51 వేలను ఆలయానికి విరాళంగా అందజేశారు. అనంతరం మౌనిష్‌రెడ్డిని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.



కంకలమ్మ జాతర కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పొనకల్ పంచాయతీ పరిదిలోగల వీర్ల గుట్టపై ఈ నెల 19న నిర్వహిచనున్న కేతీశ్వర కంకలమ్మ శివాలయం జాతరకు సంబందించిన కరపత్రాలను ఆదివారం మంచిర్యాల డీసీపీ ఎగిడి భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్‌లతో పాటు లక్షెట్టిపేట్ సీఐ అల్లం నరేందర్‌లను వేరువేరుగా ఆవిష్కరిం చారు. ఈ కంకలమ్మ జాతరకు హాజరు కావాలని ఆలయ కమిటి నిర్వాహకులు డీసీపీ, ఏసీపీతో పాటు లక్షెట్టిపేట్ సీఐ అల్లం నరేందర్‌లను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జాతరకు తప్పకుండ వస్తామని దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఏలాటి ఇబ్బందులు జరగకుండా చూడాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక పోలీసులకు తెలియ చేయాలన్నారు. కరపత్రాల విడుదల కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు చిలు వెరీ నర్సయ్య, పర్ల కనకయ్య, సంద కృష్ణ, పిల్లిరవి, చిలువేరి సుదీర్ ఉన్నారు.

స్వామి వివేకానంద జయంతి

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని రోల్ మామడ గ్రామంలో ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలకి స్వామి వివేకానంద భారతమాత సరస్వతి మాత వేషధరణలతో ఆలరించారు. కార్యక్రమంలో ఏకల్ అభియాన్ అంచల్ కార్యాలయ ప్రముఖ్ ఉడుగుల అభిలాష్, మాతాజీ మాడవి శశికళ, పిల్లలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.